18 వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

25 ఆదివారం ఆగస్టు 2024 పేజీలు 08


# గృహనిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## గృహనిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలి : కలెక్టర్



కడప, మేజర్‌న్యూస్: గృహ నిర్మాణ పథకంలో.. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని అధికమించి.. రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబందిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) హాలులో.. జిల్లాలో పేదలకు గృహ నిర్మాణ పథకంలో భాగంగా.. ప్రభుత్వం చేపట్టిన హౌసింగ్ పనుల పురోగతిపై హౌసింగ్ పీడి కృష్ణయ్యలతో కలిసి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి.. జిల్లాలోని హౌసింగ్ డిఈలు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు సంబందిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

# కిక్కిరిసిన గండి క్షేత్రం
# పోటెత్తిన భక్తజన సందోహం





కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: వైయస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గం పేట మండలం ఆరేళ్ల మడక పంచాయతీ పరిధిలో వెలసిన గండి క్షేత్రం శనివారం భక్తజన సందోహం నడుమ కింక్కిరిసింది. శ్రావణమాసం మూడో శనివారం కావడంతో స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి రావడంతో గండి క్షేత్రం జనసంద్రమైంది. యేటా శ్రావణమాసం వీరాంజనేయ స్వామికి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఇప్పటికే రెండు శనివారాలు పూర్తయ్యాయి. మూడో శనివారం రోజున భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. భక్తుల మధ్య లాట జరగకుండా ట్రిబుల్ ఐటీ వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందించారు. అలాగే ఈవో వెంకటసుబ్బయ్య అర్చకులు కేసరి స్వామిలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో మూడో శనివారం విజయంగా ముగిసింది. ఆలయ అధికారులు, అర్చకులు అందించిన సేవల పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# గ్రామపంచాయతీలలో నాడు చీకటి,నేడు వెలుగులు

## సర్పంచులకు పదవి తప్ప పవర్ ఇవ్వని జగన్
## నేడు పవర్ తో పాటు నిధులు ఇచ్చి గౌరవం ఇచ్చిన ఘనత చంద్రబాబుదే
## చంద్రబాబు హయాంలోనే గ్రామాలలో మౌలిక వసతులు
## 2 నెలల్లో గ్రామ పంచాయతీలకు భారీగా నిధులు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే
## దోచుకోవడం కాదు,అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఉంది.
## గ్రామసభల ద్వారా గ్రామాభివృద్ధి సాధ్యం ..
## చంద్రబాబు నేతృత్వంలో గ్రామల దశ దిశ మారనున్నాయి
## తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారు




అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలలో చీకటి కనిపిస్తే నేడు గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేసి వెలుగులు నింపుతున్న ఘనత చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శనివారం రాజంపేట పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం, కూటమి ప్రభుత్వంలో గ్రామాల దశ దిశ మారనున్నాయని, గ్రామసభల ద్వారా సమస్యలను గుర్తించి దేశంలోనే రాష్ట్రంలో గ్రామాలలో సదుపాయాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మూడు నెలల్లోనే 1500 కోట్లు నిధులు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మాట తప్పం మడం తిప్పం అని చెప్పుకునే వైకాపా పార్టీ అభివృద్ధి కూడా చేయ్యం అని నిరూపించిందని, 2014 నుండి 2019 వరకు గ్రామాలలో చంద్రబాబు నాయుడు వేసిన సిసి రోడ్లు, విద్యుత్ దీపాలు తప్ప వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన ఒక పని కూడా గ్రామాలలో కనిపించలేదన్నారు, అందుకే రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించి సమస్యలను గుర్తించి, ప్రతి గ్రామంలోని ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించి గ్రామాల అభివృద్ధితో దేశంలోనే రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా అభివృద్ధి అంటే దోచుకోవడం కాదని, పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులకు తెలియకుండా నిధులను దోచుకోవడం కాదని, సర్పంచులను గౌరవిస్తూ గ్రామంలో అభివృద్ధికి నిధులు కేటాయించినప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యమని అది ఒక చంద్రబాబు నాయుడు సారథ్యంలోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్కే కరీమ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి మండెం అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయంలో
# బీటెక్ రవి దంపతులు ప్రత్యేక పూజలు



చక్రాయపేట, మేజర్‌న్యూస్: చక్రాయపేట మండలం గండి క్షేత్రం అంజన్న ఆలయంలో బీటెక్ రవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శ్రావణ మూడవ శనివారం సందర్భంగా బీటెక్ రవి దంపతులను ఆలయ నిర్వహకులు వేద పండితులు ప్రత్యేక ఆహ్వానాన్ని అందించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అంజన్న ఆశీస్సులు వేద పండితులు ఆశీర్వదించి, ఆలయ సిబ్బంది వారిని మర్యాదపూర్వకంగా సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ శ్రావణ శనివారం స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని, గండి క్షేత్ర ఆలయ అభివృద్ధి పనులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపడతామని గండి క్షేత్ర ఆలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గండి క్షేత్ర ఆలయ సిబ్బంది టీడీపీ నాయకులు సంజీవరెడ్డి మరియు ఇతర టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ఎరువులు పురుగుమందులు విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

## ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
## డీలర్ల సమీక్ష సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల వ్యవసాయ డివిజన్ పరిధిలో ఉన్న పులివెందుల, వేముల, లింగాల మండలాలకు చెందిన పురుగుమందులు, ఎరువులు, విత్తనాల డీలర్స్ కు ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు వాటికీ పురుగులు, తెగుళ్లు, ఉధృతి ఎక్కువున్నప్పుడు ఎ మందులు వాడాలి, ఎంత డోస్ వాడాలి అని వ్యవసాయ శాఖ అధికారులు వివరించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ షాపు లో లైసెన్స్ కనిపించేవిధంగా పెట్టాలి, అనుమతులు ఉన్న మందులు మాత్రమే అమ్మాలి. అమ్మిన వాటికీ కచ్చితంగా అమ్మిన రైతులకు బిల్లులు ఇవ్వాలి రోజువారీ అమ్మకాల తరువాత స్టాక్ రిజిస్టర్‌లో ఎంటర్ చేసి షాపులో ఉన్న స్టాక్‌తో సరిపోవాలి.

## గ్రామ సభలు నిర్వహించడం హర్షణీయం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించడం హర్షణీయమని సీనియర్ కాంగ్రెస్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనలో గ్రామ సభలు తొలి అడుగు అని, ఇంకా చేయవలసింది చాలా ఉందన్నారు. స్థానిక ప్రభుత్వాలు కాంగ్రెస్ మానస ప్రభుత్వాలని, రాజ్యాంగంలోని 11,12 షెడ్యూల్ ద్వారా గ్రామీణ, పట్టణ స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు కల్పించిందన్నారు. 40వ అధికరణ, 243జీ అధికరణ మేరకు స్థానిక ప్రభుత్వాలు, స్వయం ప్రతిపత్తి గల ప్రభుత్వాలుగా పనిచేయుటకు కావాల్సిన అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక ప్రభుత్వాలకు ఇవ్వాలన్నారు. గత వైకాపా ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా, కేంద్ర నిధులను మళ్లించిందన్నారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థలను ఏర్పాటు చేసి స్థానిక ప్రభుత్వాలను నిర్వీర్యం చేసిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించి ఉపాధి హామీ పథకం పనులకు ఆమోదం తీసుకోవడం, రూ. 2500 కోట్లు విడుదల చేయడం ముదవహమన్నారు. నిరుపయోగంగా ఉన్న సంపద కేంద్రాలను వినియోగంలోకి తేవాలని, సచివాలయాలను స్థానిక ప్రభుత్వాల పరిధిలోకి తీసుకురావాలన్నారు. జిల్లాపరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీ, కార్పొరేషన్లను బలోపేతం చేయాలని, అప్పుడే నిజమైన గ్రామ స్వరాజ్యం అన్నారు.

## చెట్లను నాటండి పర్యావరణని కాపాడండి




గోపవరం మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యర్యంలో బద్వేల్ పట్టణం బాకరాపేట నుండి ఫారెస్ట్ ఆఫీస్ వరకు పదివేలు చెట్లు నాటడం లక్ష్యంగా మొదటి రోజు భాగంగా పద్మావతి హాస్పిటల్ ఎండీ. పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో 120చెట్లు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధులు బద్వేలు మునిసిపల్ కమిసినర్. వి.నరసింహారెడ్డి, ఆర్డీవో శేఖర్‌రావు, మాజీ మునిసిపల్ ఛైర్మన్ మునెయ్య బద్వేల్ పట్టణ అధ్యక్షులు. డాక్టర్. మీనాక్షి రెడ్డి. వానబలా వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షులు సాఫ్ట్వేర్ ఇంజనీర్ శివశంకర్, మండల్ ఆశయ సాధన సమితి ఛైర్మన్ రమేష్ యాదవ్ ఆవాజ్ కమిటీ బాధ్యులు సత్తార్,అన్వర్ బాష మరియు కమిటీ సభ్యులు అందరూ కలిసి ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

## ముందస్తుగా గౌతమ్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహణ: కరస్పాండెంట్ లక్ష్మీరెడ్డి



జమ్మలమడుగు రూరల్ మెజర్ న్యూస్: జమ్మలమడుగు పట్టణం స్థానిక నాగలకట్ట వీధిలో ఉన్న గౌతమ్ మోడల్ స్కూల్ నందు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించమని కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి పత్రిక ముఖ్యంగా తెలియ జేశారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు రాధిక ,గోపిక , కృష్ణుని వేషధారణలో చూడముచ్చటగా ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. అనంతరం కొంతమంది విద్యార్థులు కోలాటం పెడుతున్న చేశారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పూజ కార్యక్రమం ప్రసాద పంపిణీ నిర్వహించడం జరిగిందని కర స్పాండెంట్ తెలియజేశారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు విరివగా పాల్గొన్నారు. కార్యక్రమానంతరం విద్యార్థుల కు మిఠాయిలు పంచి ప్రీ ప్రైమరీ, ప్రైమరీ మార్కుల వివరాలు తెలియజాశామని తెలిపారు.

## నీట్ పి.జి. ఎంట్రన్స్‌లో మెరిసన గోపి



మైదుకూరు, మేజర్‌న్యూస్ : నీట్ పి.జి. ఎంట్రన్స్‌లో ఆల్ ఇండియా 2569 ర్యాంకు సాధించిన డాక్టర్ చీము గోపీ సుమత్ రెడ్డి ఆగస్టు 11వ తేదీన జరిగిన నీట్ పి.జి. పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించిన డాక్టర్ చీము గోపీ సుమత్ రెడ్డిని పలువురు అభినందించారు. ఈయన మైదుకూరు చెందిన సామాన్య వ్యవసాయ కుటుంబానికి చెందిన చీముల వెంకటరెడ్డి, పరిమళ దంపతులకు జన్మించారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనబరస్తూ ఎంబిబిఎస్‌లో మరియు పిజి లో ఉత్తమ ర్యాంకు సాధించారు. ఒక సామాన్య రైతు కుటుంబానికి చెందిన గోపి మరిన్ని ఉత్తమ ర్యాంకులు సాధించాలని పలువురు కోరారు.

## కడపలో కమిషనర్ వైఓ నందన్ మార్నింగ్ విజిట్



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్ : కడప నగరంలో కమిషనర్ వై ఓ నందన్ శనివారం మార్నింగ్ విసిట్లో భాగంగా ప్రకాష్ నగర్ ప్రాంతాన్ని ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి సమీక్షించారు. ప్రకాష్ నగర్ స్ట్రీట్ సానిటేషన్ డీ–సిల్ట్ పనుల పరిశీలన: గౌరవ కమిషనర్ గారు, ప్రకాష్ నగర్ లోని డీ–సిల్ట్ పనులను పరిశీలించారు. వర్కర్లను ఒక ప్రదేశాన్ని ఎంచుకొని పిచ్చి మొక్కలు తొలగించి, కాలువలో ఉన్న డ్రైనేజీ బ్లాక్ ని క్లియర్ చేయాలని ఆదేశించారు. కాలువలో స్ప్రేయింగ్: కాలువలో స్ప్రేయింగ్ మరియు ఆయిల్ బాల్స్ వేపి, నూతన నష్టం నివారించాలనే ఆదేశాలు ఇచ్చారు. పెద్ద కాలువల్లో సిల్ట్ తొలగింపు: పెద్ద కాలువల్లో సిల్ట్ తీసివేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పిచ్చి చెట్లు మరియు నిల్వ నీరు తొలగింపు: పిచ్చి చెట్లు మరియు నిల్వ ఉన్న నీరును వెంటనే తీయాలని ఆదేశించారు. శానిటేషన్ చర్యలు: డివిజన్ మొత్తం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజూ ప్రతి వార్డులో శానిటైజేషన్ మరియు డీ–సిల్ట్ పనులు నిర్వహించవలసిందిగా సానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు. కల్వర్టు కింద చెత్త మురికి నీరు కల్వర్టు కింద నిలువ ఉన్న చెత్త మరియు మురికి నీటిని వెంటనే శానిటైజేషన్ అధికారులు తీసివేయాలని ఆదేశించారు.ప్రకాష్ నగర్ పైప్ లైన్ లీకేజీ పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్స్: ప్రకాష్ నగర్ పైప్ లైన్ సంబంధించి ఇంటర్ కనెక్షన్స్ పనులను పరిశీలించి, లీకేజీ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. ఈ సందర్శన ద్వారా గౌరవ కమిషనర్ గారు, నగర పరిశుభ్రత, సానిటేషన్ మరియు నీటి సరఫరా సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

## కడపలో సిద్దార్ధ దయాగ్నోస్టిక్ ప్రారంభం



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: కడప నగరంలోని యర్రముక్కపల్లె సర్కిల్ వద్ద సిద్దార్ధ డయాగ్నొస్టిక్ ప్రారంభోత్సవంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి,, ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి కడప, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు.

## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వాకమల్ల నరసింహ రెడ్డి



గోపవరం మేజర్‌న్యూస్: మున్సిపల్ కమిషనర్‌గా శుక్రవారం వాకమల్ల నరసింహారెడ్డి బాధ్యతలను స్వీకరించారు, ముందుగా వారి ఇంటి దైవమైన శ్రీ ఆది చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది, వారికి ఆలయ పూజారి రమేష్ శర్మ స్వామి, ఆలయ సిబ్బంది స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## గండి అంజన్న సేవలో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

వేంపల్లె, మేజర్‌న్యూస్: శ్రావణమాసం సందర్భంగా గండి అంజన్న సేవలో ట్రిపుల్ ఐటీ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. శ్రావణ మాసం మూడో శనివారం నైపథ్యంలో గండి వీరాంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు విధ్యార్థులు వివిధ సేవలు అందించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు అమరేంద్రకుమార్ సంద్రా, అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆయా ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తమ విధ్యార్థులు అన్నదానం, లడ్డు విక్రయం, మంచినీరు, రక్తదానం తదితర సేవల్లో పాల్గొన్నారన్నారు. ప్రతి ఏడాది శ్రావణమాస ఉత్సవాల్లో తమ విధ్యార్థులు ఉత్సాహంగా పాల్గొని భక్తులకు సేవలు అందించారన్నారు.

## మైదుకూరు అర్బన్ సి.ఐ.గా ఆసం బాధ్యతలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఆసం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో అన్నమయ్య జిల్లా, కడప జిల్లాలో ఎస్సైగా, సిఐగా పనిచేశారు. మైదుకూరులో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చేసుకోకుండా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. చట్టపరిధిలో ఎవరైన పిర్యాదులు చేయదలచకుంటే నేరుగా వచ్చి ఫిర్యాదులు చేయవచ్చునన్నారు.

## బాల గోకులం పోటీలు



బ్రహ్మంగారిమఠం, మేజం న్యూస్ : బ్రహ్మంగారిమఠంలోని శ్రీ శ్రీ ఈశ్వరీదేవి మఠం నందు సోమవారము శ్రావణ బహుళ అష్టమి శ్రీకృష్ణాష్టమి సందర్భంగా మన సనాతన సంస్కృతి నందు భావి తరాలైన చిన్నారులకు చిన్న వయస్సు నుండే ఆసక్తి, అవగాహన కలిగించుట కొరకు శ్రీ శ్రీ ఈశ్వరి దేవి మఠం మఠాధిపతులు శ్రీ వీరశివకుమార స్వాములవారి సంకల్పం మేరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య సమయంలో5 సంవత్సరాలలోపు చిన్నారులకు శ్రీకృష్ణ గోపికల వేష ధారణ 10 సంవత్సరాలలోపు చిన్నారులకు శ్రీకృష్ణ గోపికల వేష ధారణ పద్యం శ్లోకం గానం డ్రాయింగ్ తదితర శ్రీకృష్ణాష్టమి బాలగోకులం పోటీలు నిర్వహించబడును. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మన సంస్కృతి సాంప్రదాయాలలో చిన్నారులను భాగస్వామ్యమయ్యేలా ఈ బాలగోకులం పోటీలలో పాల్గొనేందుకు ప్రోత్సహించవలెనన శ్రీ ఈశ్వరి దేవి మఠం ఈవో జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ బాలగోకులం నందు మన చిన్నారుల బాల్య మధుర స్మృతులు గుర్తుండిపోయే విధంగా వెన్న చిలుకడం, ఉట్టి కొట్టడం వంటి ఫోటో పాయింట్ వద్ద ఫోటోలు తీసుకొనే అవకాశం ఉన్నది. వేదికపైకి తల్లిదండ్రులు కూడా సంప్రదాయ దుస్తులతో తమ చిన్నారులతో కలసి రావచ్చును.చిన్నారుల పేర్లు రిజిస్టర్ చేసుకొనుటకు సంప్రదించు ఫోన్ నెంబర్లు: 9441501651, 08569 286064

# పద్మావతి పాఠశాలలో అంబరాన్నంటిన కృష్ణాష్టమి సంబరాలు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలులో అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని నెలకొల్పిన పాఠశాల అనతి కాలంలోనే విద్యారంగంలోనే చిట్వేలి మండలంలో పదవ తంగతి పరీక్ష ఫలితాలలో అద్భుతమైన విజయాలను అందుకోవడం జరిగింది ఆ పాఠశాలలో విద్యతోపాటు సంస్కృతి సాంప్రదాయాలు జాతీయ నాయకులు జన్మ దినాలు అన్నింటినీ జరుపుతూ నైతిక విలువలను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ నరేష్ తెలియ జేశారు వారు పద్మావతి పాఠశాల డైరెక్టర్ లతా లావణ్య మాట్లాడుతూ సోమవారం శ్రీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా కృష్ణాష్టమి సంబరాలు నిర్వహించామని పాఠశాల డైరెక్టర్ లతా లావణ్య తెలియజేశారు. విద్యార్థి దశలో విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని కలిగించాలని లక్ష్యముతో విద్యతోపాటు అన్ని రంగాలలో కూడా సాధించిన విజయాలను విద్యార్థులకు తెలియజేస్తున్నామన్నారు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో పాఠశాల ఆవరణమంతా పండగ వాతావరణాన్ని తలపించింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామసభా... ఎన్డీఏ కూటమి కార్యకర్తల ఆత్మీయ సభా

### వైకాపా యువజన విభాగం ఉపాధ్యక్షులు పల్లె గ్రీష్మంత్ రెడ్డి



నందలూరు, మేజర్ న్యూస్ :అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలో నిన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభ కార్యక్రమం పూర్తిగా ఎన్డీఏ కూటమి కార్యకర్తల ఆత్మీయ సభగా నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలో జరిగిందనీ, సామాన్య ప్రజలు లేక గ్రామసభ వెలవెలబోయిందనీ, ప్రజలు ఎవరూ రాకపోవడంతో ఎన్డీఏ కూటమి కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, ఏఎన్ఎంలు ఇతర పంచాయతీ సిబ్బందితో తూతూ మంత్రంగా గ్రామసభ కార్యక్రమం నిర్వహించారనీ వైకాపా యువజన విభాగం ఉపాధ్యక్షులు పల్లె గ్రీష్మంత్ రెడ్డి ఆరోపించారు. ప్రజా సమస్యలకు పరిష్కార వేదికగా గ్రామసభ నిర్వహణ ఉండాలే తప్ప ఏదో ఫోటోల కోసం పబ్లిసిటీ పిచ్చి కోసం సభ జరిపించడం తగదనీ,రాష్ట్ర ప్రభుత్వం పై నమ్మకం లేకనే సామాన్య ప్రజలు ఎవరు ఈ యొక్క గ్రామసభ కార్యక్రమానికి హాజరు కాలేదని, ఎందుకంటే ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు ఇంతవరకు ఏ ఒక్కటీ అమలు కావట్లేదనీ, నాగిరెడ్డి పల్లె మేజర్ పంచాయతీలోని గ్రామసభ ప్రజలు మనసులు గెలుచు కోవడంలో విఫలమైందని గ్రీష్మంత్ రెడ్డి తెలిపారు.

# ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు జయంతి



నందలూరు, మేజర్ న్యూస్ నందలూరు మండలం ఆర్ అండ్ బి బంగ్లా వద్ద టంగుటూరి ప్రకా శం పంతులు జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్వాతంత్ర సమరయోధులు టంగు టూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, వక్ఫ్‌బోర్డ్ మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, నందలూరు పంచాయతీ సర్పంచ్ మోడపోతుల రాము, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చామంచి పెంచలయ్య, శివ, షేక్ మౌలా, పఠాన్ మెహర్ ఖాన్, తుమ్మాది శివకుమార్ పాల్గొన్నారు.

# బ్రిలియంట్‌లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోనీ నీరుగట్టు వారిపల్లిలో గల బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడు కలు అంబరాన్నంటాయి. శనివారం కరస్పాండెంట్ మొరుంపల్లి సహ దేవ రెడ్డి, ప్రధానోపాధ్యాయిణి మొరుంపల్లి రజినీల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు శ్రీకృష్ణ పరమాత్మ,రుక్మిణి సత్యభామ,గోపికమ్మల వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో పర్వదినాలు ఒక భాగమన్నారు. తమ విద్యార్థులకు విద్యతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించడంలో భాగంగా పాఠశాలలో పర్వదినాలను నిర్వహించు కోవడం ఆనవాయితీ అన్నారు. శ్రీకృష్ణుడు బోధించిన గీతా సారాంశం మన జీవితానికి ముక్తి మార్గమన్నారు. భారతదేశం విభిన్న సంస్కృతుల నిలయమని, దీంతో ప్రపంచ దేశాల వారు మన సంస్కృతి పట్ల ఆకర్షితులవుతున్నారని తెలిపారు. విద్యార్థులు పర్వదినాల ప్రాముఖ్యతను తమ కుటుంబ సభ్యులకు, ఇరుగుపొరుగు వారికి వివరించాలని సూచించారు. ఇందులో భాగంగా విద్యా ర్థులచే ప్రదర్శింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు వేషధారణలలో వచ్చిన, సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన విద్యార్థులను మొరుంపల్లి సహదేవ రెడ్డి,రజినీలు అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసమే అవగాహన ఒప్పందాలు

### – మిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ స్పష్టం



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ హ్యాబిలేట్ లెర్నింగ్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చు కున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ పేర్కొన్నారు. శనివారం జరిగిన ఈ ఒప్పందం కార్యక్రమంలో కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.కిషోర్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసినట్లు ఆయన అన్నారు. ఈ అవగాహన ఒప్పందం ప్రకారం విద్యార్థులు అధ్యాపకులు స్కిల్ బేస్డ్ ట్రైనింగును కంపెనీ ద్వార అందజేయడం ముఖ్య ఉదేశ్యమన్నారు. పారిశ్రామిక శిక్షణా కార్యక్రమాలను అతిథి లెక్చరర్‌లను అందించడానికి అవసరమైన సహాయాన్ని అందించడానికి ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఇంటెర్న్‌షిప్‌లతో పాటు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, ఇందుకు కావలసిన శిక్షణను ఆ కంపెనీ వారు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో సివిల్ విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్ పాల్గొన్నారు.

# కవిత కుటీరంలో పఠాన్ ఖాదర్ వలి సంస్మరణ సభ



మదనపల్లె,మేజర్ న్యూస్ : యువకవి, రచయిత, ఆర్టీసీ ఉద్యోగి స్వర్గీయ పఠాన్ ఖాదరవల్లి నాల్గవ వర్ధంతి సంస్మరణ సభ శనివారం స్థానిక ఎన్వీఆర్ లేఅవుట్ లోని కవితా కుటీరంలో జరిగింది. ఈ సంస్మరణ సభలో ఖాదర్ వలి స్నేహితులు, సాహిత్య అభిమానులు, సాహితీ మిత్రులు ఆత్మీయంగా పాల్గొన్నారు. ప్రజాచైతన్య స్రవంతి అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు పఠాన్ ఖాదరవల్లి గురించి టి.ఎస్.ఎ.కృష్ణ మూర్తి వ్రాసిన కవిగా ఖాదర్ వలీ జీవిత సాహితీ సాఫల్యం వ్యాసాన్ని సాహితీ మిత్రులకు చదివి వినిపిస్తూ ఖాదర్ వలీతో తమకున్న అనుబంధాన్ని మననం చేసుకోన్నారు. ప్రఖ్యాత కథా రచయిత వేంపల్లి సికిందర్ ఖాదర్ వలీ నా కలం కన్నీరొలికింది గ్రంథంలోని కొన్ని కవితలను చదివి వినిపిస్తూ కవితలలో కనిపించిన కవి హృదయ ఆర్ద్రత, సామాజిక స్పృహ, నిబద్ధతలను విశ్లేషించారు. విశ్రాంత జైల్ల శాఖ ఉద్యోగి, రచయిత కొడవటి ప్రభాకర్ ఖాదరవల్లితో తమకున్న సాహితీబంధాన్ని ఆవిష్కరించారు.

# విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

### ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణం సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో "ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ మరియు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ "సంయుక్తంగా "ఐబీఎం స్కిల్స్ బిల్డ్ బూట్ క్యాంపు" నైపుణ్య శిక్షణ తరగతులను ఎడ్యూనెట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 21వ తేది నుండి 24వ తేదీ వరకు నాలుగు రోజులపాటు శిక్షణా కార్యక్రమాన్ని బీటెక్ ఫైనల్ ఇయర్ థర్డ్ ఇయర్ విద్యార్థులకు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. చివరి రోజైన శనివారం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తగిన నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలని పొందవచ్చునని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి విద్యార్థి నైపుణ్యాలని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్‌బాబు విద్యార్థులను ఉద్దేశించి స్కిల్స్ పెంపొందించుకునేందుకు ఈ కార్యక్రమం ఉపయోగ పడిందని ప్రసంగించారు. కార్యక్రమంలో సమన్వయకర్తలు డాక్టర్ షఫీ,డాక్టర్ గంగాధర్ రెడ్డి,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ సి.మనోజ్ కుమార్ వివిధ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# పర్వదినాల ఆవశ్యకతను విద్యార్థులు తెలుసుకోవాలి

### – గీతావాణి హైస్కూల్ కరస్పాండెంట్ గీతాల లావణ్య వెల్లడి



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : విద్యార్థులకు పర్వదినాల ఆవశ్యకతను తెలియజేయడమే లక్ష్యమని మదనపల్లె పట్టణంలోని గీతావాణి హైస్కూల్ కరస్పాండెంట్ గీతాల లావణ్య పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు గోపికమ్మ, శ్రీరుక్మిణి సత్యభామ, శ్రీకృష్ణ పరమాత్ముని వేషధారణల్లో అలరించి, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ పర్వదినాలతోపాటు మన సాంప్రదాయ పర్వదినాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మన దేశ సంస్కృతిని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. పాఠశాలలో పర్వదినాలను నిర్వహించడం ద్వారా వారిలో సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించవచ్చునన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జహా ఆదర్శంతో ప్రజలకు సేవలందిస్తాం

### టిడిపి నాయకులు నాగూర్ వలి స్పష్టం



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలనను స్ఫూర్తిగా తీసుకొని పట్టణంలోని 14వ వార్డులో అభి వృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని టిడిపి నాయకులు, వార్డు ఇంఛార్జ్ నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం ఆయన వార్డు పరిధిలో జరుగుతున్న మురుగునీటి కాలువలు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగూర్‌వల్లి మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధే, ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న ఆదర్శ నాయకులు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అడుగుజాడల్లో నడవడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే వార్డులో పలుఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను ఆలకిస్తూ వాటిని పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే జహాకి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆయన నేతృత్వంలో మదనపల్లి నియోజకవర్గం అన్నిరంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## మత్స్య సహకార సంగం బెస్త కమ్యూనిటీ హాలు ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



బద్వేలు. మేజర్‌న్యూస్ : బద్వేలు పట్టణంలోని రఫీ రైస్ మిల్ ఆపోజిట్ లో బద్వేలు మత్స్యసహకార సంఘం ఆధ్వర్యంలో బెస్త కమ్యూనిటీ హాల్ నూతనంగా నిర్మించారు దాని ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసి ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ చేతులమీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, ఏడో వార్డ్ కౌన్సిలర్ రమేష్ బాబు, మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ సుందర్ రామిరెడ్డి, మాజీ ఏపీ టూరిజం డైరెక్టర్ అల్లా ప్రకాష్, నాగం సుబ్బారెడ్డి, రఘురాం రెడ్డి,వెంకటరమణ, వెంకటస్వామి, పలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

### జిల్లా కలెక్టర్‌తో బీటెక్ రవి భేటీ



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలో నెలకొన్న సమస్యలపై కృషి చేయాలని కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ ని కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో భేటి మాజీ ఎమ్మెల్సీ లిపులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, మరియు ఆయన సోదరుడు లిమారెడ్డి జోగిరెడ్డి భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ని కలిసి పలు విషయాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. వాటిలో భాగంగా కలెక్టర్ బిటెక్ రవి అందించిన పలు విషయాలకు సానుకూలంగా స్పందించి పులివెందుల నియోజకవర్గంలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని బీటెక్ రవికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ : పెండ్లిమర్ల మండలం దాసరపల్లి గ్రామ సమీపంలో వెయ్యినూతల కోనలో వెలిసినటువంటి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నందు కొలువైన స్వామివారికి శ్రావణ శనివారం కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు ఆలయ ధర్మకర్త పిన్నపాటి నరసింహ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పూజా కార్యక్రమానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పిన్నపాటి నరసింహ హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి శుక్ర శనివారాలలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారికి లక్ష్మీదేవి అమ్మవార్లకు పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు స్వాముల వారినిదర్శించుకుని పునీతులు కావాలని తెలియజేశారు.

## శ్రీచైతన్యలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించినట్లు కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణంలో విధ్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు. అలాగే కృష్ణాష్టమి విశిష్టతను విధ్యార్థులకు వివరించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి.చైతన్ రెడ్డి, బి.చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో కడప ఉక్కు కోసం పోరాడుదాం: డివైఎఫ్ఐ




జమ్మలమడుగురూరల్, మేజర్‌న్యూస్: అమరుల స్ఫూర్తితో విభజన హామీలలో ప్రధానమైనది కడప ఉక్కు కోసం విద్యార్థులు యువకులు పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు రాజ్ గురు జయంతి సందర్భంగా జమ్మలమడుగులో స్థానిక ఐటిఐ కాలేజ్ నందు జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు గురుప్రసాద్, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు హుస్సేన్ మియా మాట్లాడుతూ కడప ఉక్కు ఈ ప్రాంత ప్రజలు,విద్యార్థులు,యువకుల ఆకాంక్ష అన్నారు.ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం యువత వలసలు పోతున్నారు అన్నారు.ఇక్కడ ఉక్కు పరిశ్రమ వస్తే వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని,వలసలు అగుతాయని అన్నారు.కేంద్రం కడప ఉక్కు పై శీతకన్ను వేసింది అన్నారు.గత ప్రభుత్వం కడప ఉక్కు పై మీనమేషాలు వేసిందని కేంద్రాన్ని ప్రశ్నించకుండా రాజకీయ చదరంగం ఆడింది అన్నారు.కొత్తగా రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అయిన కేంద్రం పై ఒత్తిడి తెచ్చి కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు అంజి,నవీన్,రమేష్,రవి,రఘు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణుడు రాధ గోపికల అలంకరణలో విద్యార్థులు



వల్లూరు మేజర్‌న్యూస్ : వల్లూరులోని శ్రీ యాదాల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు, విద్యార్థిని విద్యార్థులు కృష్ణుడు రాధా గోపికలు యశోద వంటి పాత్రలలో అలరించారు, స్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు (అంజి), ప్రిన్సిపాల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులకు కృష్ణుని జీవితం, ధర్మ పరిరక్షణలో ఆయన పాత్ర గోపికలతో ఆయన సాన్నిహిత్యం వంటి అంశాలపై తెలియపరిచారు, ఈ పండుగ విద్యార్థులలో ఆధ్యాత్మికతను ధర్మానికి కట్టుబాటు కావాలని తెలిపారు..

## టిడిపి నాయకులు కూడా అవినీతి చేయకుండా ప్రమాణం చేయాలి

### మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : అధికారుల విషయమే కాకుండా టిడిపి నాయకులు కూడా అవినీతి చేయకుండా ప్రమాణం చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పేర్కొన్నారు శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి,టిడిపి నాయకులు చేస్తున్న అక్రమ ఇసుక రేషన్ బియ్యం మాఫియా నిర్మూలనకై ప్రమాణం చేస్తే ప్రజలు హర్షిస్తారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన రెండు నెలలలోనే అరాచక పాలన మొదలైందని తెలిపారు. మండల పరిధిలోని కామనూరు గ్రామంలో స్వయానా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి సోదరుని కుమారుడు ఎన్ వి ఆర్ ఆర్ పేరుతో ఉన్న టిప్పర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని విమర్శించారు. గతంలో వైసిపి నేతలు కొంతమంది ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించిన నేపథ్యంలో తమపై ఇసుక మాఫియా అది విమర్శించిన టిడిపి నాయకులు టిప్పర్ల ద్వారా అక్రమ ఇసుకను తరలించడంపై సమాధానం చెప్పాలన్నారు. అలాగే వైసిపి పాలనలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని గగ్గోలు పెట్టిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పురపాలక సంఘం పరిధిలోని మూడవ వార్డు కౌన్సిలర్ జంబాపురం లక్ష్మి దేవి భర్త జంబాపురం రామాంజనేయరెడ్డి రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయాలపై సమాధానం చెప్పాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే సుమారు 120 మంది రేషన్ డీలర్లను తొలగించి టిడిపి నాయకులకు కట్టబెట్టారని విమర్శించారు. వారందరినీ పిలిపించి అక్రమంగా రేషన్ బియ్యం తరలించకుండా ప్రజలకు చేరేలా వారితో ప్రమాణం చేయించాలని సూచించారు. అలాగే అక్రమ ఇసుక తరలింపు పై టిడిపికి చెందిన నాయకులతో ప్రమాణం చేస్తే బాగుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు జిలాని అనిల్ కుమార్ వైసీపీ నాయకులు పోసా భాస్కర్, భాష లు పాల్గొన్నారు.

## వైసిపీ అధికారంలో లేనప్పుడు పోరాటం చేసినప్పుడే నిజమైన సింహం

### వైసిపీ అధ్యక్షుడిగా పోచం రెడ్డి బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో రెడ్యం వెల్లడి



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : వైసీపీ అధికారం కోల్పోయిన కష్ట సమయంలో పోరాటం చేసే వాడే నిజమైన నేత, కార్యకర్త అని ఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి కార్యకర్త తెగించి పోరాటం చేయాలని వైసీపీ రాష్ట్ర నేత, ఏపీఎస్ఆర్‌టిసి మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్ఆర్‌సిపి వైయస్సార్ జిల్లా అధ్యక్షుడిగా కమలాపురం మాజీ శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి శనివారం ఉదయం పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రెడ్యం సోదరులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం రెడ్యం మాట్లాడుతూ.. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కుక్క కూడా పోరాటం చేస్తుందని, అదికారం లేనప్పుడు తెగించి పోరాటం చేసేవాడే నిజమైన సింహమని ఆయన తేల్చి చెప్పారు. నాయకుల ముందర పనిచేసినట్లు నటించి, నిజంగా పనిచేయని నేత, కార్యకర్త చరిత్రహీనుడు అవుతాడని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన స్థాయిని, అనుభవాన్ని, బాధ్యతను మరిచి వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని నెత్తిన రూపాయి పెడితే పైసాకు కూడా కొరకాడని మాట్లాడటం సిగ్గుచేటని చంద్రబాబుకు సరైన సమయంలో ప్రజలు సరైన తీర్పు ఇస్తారని, బుద్ధి చెబుతారని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు.

# జనసైనికుడి తాళిబొట్టు అందించిన యల్లటూరు



నందలూరు, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా నందలూరు జన సేన పార్టీ కార్యాలయం (యల్ల టూరు భవన్) నందు నందలూరు మండలం కోనాపురం గ్రామానికి చెందిన జనసైనికుడు వెలగచర్ల రమేష్ తమ్ముడు జనసైనికుడు అశోక్ వివాహం ఈ నెల 25న జరుగును. ఈ సందర్భంగా జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజుని కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందించిన వెలగ చర్ల రమేష్. స్పందించిన యల్లటూరు శ్రీనివాసరాజు వివాహ శుభ కార్యానికి సంబంధించిన తాళి బొట్టును అందంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పం చ్ సమ్మెట శివప్రసాద్, పివిఆర్ కుమార్, సుబ్బరాయుడు, పత్తి నారాయణ, కోలాటం హరికృష్ణ, పూల మురళి పాల్గొన్నారు.

# సీతారామాలయం విగ్రహ ప్రతిష్టలో మంత్రి మండిపల్లి



రాయచోటి, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం, నడిగడ్డపల్లె, పడమటికోన గ్రామంలో సీతారామాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ముందుగా మంగళ వాయిద్యాల నడుమ మంత్రికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో పీర్ల మాన్యం భూములు సర్వే



పీలేరు మండలం దొడ్డిపల్లి పంచాయతీ సంబంధించిన పీర్ల మన్యం భూములను శనివారం జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ నేతృ త్వంలో స్థానిక రెవెన్యూ అధికా రులు సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వసీం అక్రమ్ మాట్లాడుతూ దొడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 2022 లో 14.84 ఎకరాలు, సర్వే నెంబర్ 106లో 2.46 ఎకరాల పీలేరు పీర్ల మాన్యం ఉందన్నారు. దురా క్రమణల బారి నుంచి పీర్ల మాన్యం భూములను కాపాడేందుకు సర్వే నిర్వహి స్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ భూములను సమగ్రంగా సర్వే చేయించి స్థానిక రెవెన్యూ అధికారుల ద్వారా సరిహద్దులు ఏర్పాటు చేసి పరిరక్షిస్తా మన్నారు. కార్యక్రమంలో పీలేరు మండల సర్వేయర్లు చంద్ర, వల్లి, ప్రబంధ, హరి, అన్నపూర్ణ, విఆర్ఓ రవి, పీర్ల మాన్యం ముతవల్లి మోదిన్ భాష(బుజ్జు), వంశపారంపర్య ముజావర్లు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశం వాయిదా

కలికిరి మేజర్ న్యూస్ : శనివారం జరగాల్సిన సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్లు ఎంపీడీవో గంగయ్య తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు జరగాల్సిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ వైఎస్సార్సీపీ ఎంపీటీసీ సభ్యులు హాజరు కాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్వసభ్య సమావేశం దృష్ట్యా ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు ఏర్పాటు చేశారు.

# నిధులు మింగారు... నిర్మాణాలు మరిచారు

## మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



కురబలకోట మేజర్ న్యూస్ : కురబలకోట హైస్కూల్ నందు అదనపు తరగతి గదులు, మరుగు దొడ్ల నిర్మానానికి ప్రభుత్వం మం జూరు చేసిన నిధులను మింగే సా రు. కానీ నిర్మానాలు మాత్రం అసంపూర్తిగా వదిలేశారని జంగా రాఘవరెడ్డి ఆరోపించారు. స్కూల్ కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయుడు లాలూచి పడి నీకింత నాకింత పద్దతిలో వాడేసుకున్నారన్నారు. గడచిన ఐదు సంవత్సరాల వైసీపీ పాలన అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని తెలుగుదేశం పార్టీ నేతలు ఆరోపించారు. పార్టీ సీనియర్ నాయకులు జంగా రాఘవరెడ్డి మాట్లా డుతూ కురబలకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి 70 లక్షలకు పైగా నాబార్డ్ నిధులు మంజూరయ్యా యన్నారు. అన్ని లక్షలతో చేపట్టిన పను లు ఎక్కడున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీ వల పాఠశాలను సంద ర్శించి పనులు పరిశీలించగా అన్నీ అసం పూర్తిగానే ఉన్నాయన్నారు. లక్షలకు లక్షలు ఖర్చు చేసినా పిల్లలకు కనీసం మరుగుదొడ్లు కూడా లేకపోవడమే మిటని ప్రశ్నించారు. చేయని పనులకు కూడా బిల్లులు చేసుకుని తినేసి ఎక్కడి సమస్యలు అక్కడే వదిలేశారని ఆరోపించారు. నిధుల దుర్వినియోగంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి ఒట్టికొండ రెడ్డిశేఖర్ మాట్లాడుతూ పాఠశాలలో 330 మందికి పైగా విద్యా ర్థులు ఉండగా కేవలం నాలుగైదు కుళాయిలు మాత్రమే ఉన్నాయని అక్కడ కూడా నీళ్లు నిలిచి పురు గులు ఉన్నాయన్నారు. పనులు చేయకపోయినా బిల్లులు పెట్టుకున్నట్లు ప్రాథ మిక ఆధారాలు ఉన్నట్లు ఆరోపించారు. ఈ పాఠశాలతో పాటు మండ లం లోని ఇతర పాఠశాలల్లో జరిగిన నాడు నేడు పనుల్లో భారీగా నిధులు స్వాహ అయ్యాయని దీనిపై కలెక్టర్, డీఈవోలకు అవసరమైతే విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి సైతం తీసుకెళ్తా మని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గాలేటి శివరాం రెడ్డి, గౌస్ పీర్, శ్రీనివాసులు, మెడికల్ షాప్ రమేష్, స్కూల్ కమిటీ చైర్మన్ రఫీ, సలీం ఉన్నారు.

# అన్నమాచార్య యూనివర్సిటిలో గెస్ట్ లెక్చర్



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటీలోని ఈసిఈ విభా గం ఆధ్వర్యంలో శనివారం తృతీయ సంవ త్స రం ఇంజనీరింగ్ విద్యార్థులకు గెస్ట్‌లెక్చర్ నిర్వ హించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్ భానుప్రకాష్, ఆసిక్ డిజైన్ సీనియర్ ఇంజనీర్, సినాప్సిస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ బెంగు ఊరు వారు పాల్గొని విద్యార్థులకు స్ట్రాటజిస్ ఫర్ మోడ్రన్ విఎల్ఎస్ఐ డిజైన్ అనే అంశంపై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జాబ్ ప్రొఫైల్స్ ఇన్ విఎల్ఎస్ఐ కంపె నీస్ పవర్ ప్లానింగ్, మోడ్రన్ టూల్స్ కెరియర్ అప్రో చింగ్‌ల ప్రయోజనాలు గురించి క్లుప్తంగా వివరించారు. విఎల్ ఎస్ఐ ట్రెండ్స్, విఎల్ఎస్ఐ డిజైన్ మెథడాలజీస్, జనరేషన్ ఆఫ్ ఇంటి గ్రేటెడ్ సర్క్యూట్స్, ఫ్యూచర్స్ ఆఫ్ విఎల్ఎస్ఐ అండ్ ఎస్ఓసీ ఆర్కిటెక్చర్స్ గురించి ఫ్లోచార్ట్ ద్వారా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ, ఈసిఈ విభా గాధిపతి ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ నాగరాజు, కార్యక్రమ కో-ఆర్డినేటర్ పి రమేష్‌బాబు, టెక్నికల్ కో-ఆర్డినేటర్స్ డాక్టర్ ఎస్ ఫహి ముద్దీ న్, డాక్టర్ జె చిన్నబాబు, డాక్టర్ సి వెంకటేష్, ఈసిఈ విభాగ ఈవెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఫయాజ్ బేగమ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదానం గొప్ప పుణ్యకార్యం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి మేజర్ న్యూస్ : అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్ప పుణ్యకార్యక్రమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణం, కొత్తపేట శివ రామాల యం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్న దాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన శ్రావణ మాసంలో దాతలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. ఇలా ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయో గపడే మంచి పనులు చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# వ్యాపార రంగంలో అద్భుత ప్రగతిని సాధించాలి

## మార్పురి సుధాకర్ నాయుడు,గంగారపు రామ్మూర్తి నాయుడు





మదనపల్లెటౌన్, మేజర్‌న్యూస్ : తెలుగుయువత రాష్ట్ర అధ్య క్షులు గుండ్లపల్లి శ్రీరామ్ చినబాబు, ఆయన సోదరుడు గుండ్లపల్లి యోగేశ్వర్ బాబు (పెద్ద బాబు) వ్యాపార రంగంలో అద్భుత ప్రగతి సాధించాలని మార్పూరి సుధాకర్ నాయుడు, గంగారపు రామ్మూర్తి నాయుడు అకాంక్షించారు. శనివారం సుధాకర్ నాయుడు, రామ్మూర్తి నాయు డు సిల్క్ హౌసును సందర్శించి గుండ్లపల్లి బ్రదర్సుకు శుభాకాంక్షలు తెలి పారు. వారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీలో ప్రధాన విభాగమైన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీరామ్ చినబాబు నియోజకవర్గ ప్రజలకు సుపరి చితులన్నారు. వారి సోదరుడు యోగేశ్వర బాబు పట్టుచీరల వ్యాపారంలో ప్రసిద్ధి గడించారన్నారు.

# ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
## మాజీ ఎమ్మెల్యే జి ద్వారకనాథ్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: పవిత్ర శ్రావణమాసం సందర్భంగా మూడ వ శనివారం పురస్కరించుకొని మండలంలోని చిట్లూరు గ్రామం హరి జన వాడ వద్ద కొలువు తీరిన శ్రీశ్రీశ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి గుడిలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ మూడవ శనివారం చిట్లూరు ప్రసన్న ఆంజ నేయస్వామినీ దర్శించుకోవడం ఎంతో శుభదాయకంగా ఆనందంగా ఉందని వారు కొనియాడారు. అనంతరం వంగిమళ్ళ నాగేశ్వర పోశాల వెంకటరమణ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి రాత్రి కోలాట భజనకు ఆర్థిక సహకారం అందించిన చెన్నికాయలపల్లెకు చెందిన కీర్తిశేషు లుగాలివీటి నాగమల్ రెడ్డి కుమారులు గాలివీటి లోకేష్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డిలను, ఆంజనేయ స్వామి గుడికి ఎన్నో సంవత్సరాలుగా నీటి సమస్యను తన సొంత నిధులతో సింటెక్ ట్యాంక్ విద్యుత్ మోటార్ ను ఏర్పాటుచేసిన చెరువు ముందర పల్లెకు చెందిన మార్పూరి చెన్న కృష్ణారెడ్డిని, జండా ఆవిష్క రణ పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన రామాపురం వార్త విలేఖరి బడిమల మురళీకృష్ణ కుమారుడు బడిమల ప్రదీప్ కుమార్ ను ఉత్సవాలను జరిపించిన చిట్లూరు గ్రామ నాయకులను, ప్రజలను అభినందించారు. అనంతరం మం డల చిట్లూరు గ్రామ ప్రజలు పలు సమస్యలపై మంత్రివర్యులు దృష్టికి తీసుకురాగా ఈ సందర్భంగా మంత్రివర్యులు సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు గ్రామ నాయకులు ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిమరిస్తే అంతే ....



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల విద్యుత్ అధికా రుల పనితీరుపై ప్రజలు సంతృప్తిగా ఉన్నప్ప టికీ గ్రామస్థాయి విద్యుత్ అధికారుల పనితీరు తీవ్ర నిర్లక్ష్యంగా ఉంది ముఖ్యంగా చిట్వేలి రాపూరు రోడ్డు మార్గాన చెర్లోపల్లి క్రాస్ రోడ్డు వద్ద రెండు విద్యుత్ స్తంభాలకు చెట్లు తీగలు పూర్తిగా అల్లుకుపోయినప్పటికీ అక్కడ పనిచేసే విద్యుత్ సిబ్బందికి అవి కనిపించకపోవడం దారుణమని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం ప్రారంభమైందంటే ఆ ప్రాంతంలో విద్యుత్ నిలిచి రాజుగుంట చెర్లోపల్లి అనుంపల్లి అశోక్ నగర్ అనుంపల్లి ఎస్టి కాలనీ గ్రామాలన్నీ కొన్ని గంటల పాటు చీకటమయమవుతాయి తక్షణమే విద్యుత్ అధికారులు స్పందిం చి ప్రతి నెలలో ఓ శనివారం ట్రీ కటింగ్‌కు కేటాయించాలని స్థాని కులు కోరు తున్నారు. మండల అధికారులు స్పందించి క్రింది స్థాయి సిబ్బందికి ఆదేశా లిచ్చి చెట్లను తొలగిస్తారని అక్కడి ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## క్రిష్ణాష్టమి వేడుకలు విజయవంతం చేయండి

### ఆలయ నిర్వాహకుడు రామాంజనేయులు

వేంపల్లె, మేజర్‌న్యూస్:శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక శ్రీకృష్ణ దేవస్థానం నిర్వాహకుడు దేరంగుల రామాంజనేయులు కోరారు. స్థానిక వడ్డెరవీధిలో వెలసిన శ్రీకృష్ణ దేవస్థానం నందు ఈనెల 26న ఉదయం 8.30 గంటల నుండి అర్చకులు దుర్భాక ప్రసాద్ శర్మ నేతృత్వంలో స్వామి వారికి అభిషేకం, గోపూజ, తులసిపూజ, మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మధ్యాహ్నం 3 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 5 గంటలకు ఉట్టిగొట్టు కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు.

## సీఐ జీవన్ గంగనాథ్ ను కలిసిన వైసిపి ముస్లిం నాయకులు



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : పులివెందుల అర్బన్ సిఐ జీవన్ గంగానాథ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పులివెందుల వైసిపి ముస్లిం నాయకులు కలవడం జరిగింది .ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐని మర్యాద పూర్వకంగా కలిసి దుషాలవతో రాష్ట్ర నూరుభాషా సంఘం అధ్యక్షుడు ఓ.రసూల్ మరియు వైసిపి ముస్లిం నాయకులు నూరుల్లాహ్‌లు సత్కరించారు. అనంతరం వారితో పలు విషయాలు ముచ్చటిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ప్రజల సహకారంతో పులివెందుల పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా చూస్తానని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముస్లిం నాయకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం అభినందనీయం ఎస్ఐ సుభాష్ చంద్రబోస్



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : అనేకమంది ఆలయానికి వచ్చి వెళ్లే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని రిమ్స్ ఎస్సై సుభాష్ చంద్రబోస్ తెలిపారు. శ్రావణ శనివారం మూడో వారం సందర్భంగా పాలకొండలో బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ టిడిపి నాయకులు ఏటూరు రామచంద్రారెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్సై ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానం చేయాలన్న దయాగుణం ఉండాలని దయాగుణం అనేది అందరికీ రాదని అన్నారు. కోటీశ్వరుడు కూడా పది రూపాయలు ఖర్చు చేయాలంటే ఆలోచించి ఖర్చు చేస్తాడని అలాంటిది వేటూరు ప్రజలకు సేవ చేయడంలో ముందు ఉంటారని ఆయన అన్నారు. ఇలాంటి సేవా గుణం ఉన్నవారికి ఆ దేవుడు ఎల్లవేళలా తోడుగా ఉండాలన్నారు. గత పది సంవత్సరాలుగా పాలకొండ పాలకొండ్రాయిని ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేయడం గర్వించదగ్గ విషయమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రిమ్స్ ఏఎస్ఐ యోగా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

### వేంపల్లె సీఐ సురేష్ రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్పదని వేంపల్లె సీఐ ఏ.సురేష్ రెడ్డి అన్నారు. శ్రావణమాసం సందర్భంగా శనివారం స్థానిక పట్టణ పరిధిలోని కడప రోడ్లో ఉన్న హనుమాన్ జంక్షన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సిఐ పాల్గొని ప్రారంభించారు. ముందుగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. గాజుల పేటకు చెందిన పసుపులేటి బాబు, దాతల సహకారంతో ప్రతి ఏడాది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుమతి లేని ఎరువులు పురుగుమందులు విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా అనుమతిలేని మందులు అయిన గ్లైఫోసటే మందు అమ్మకూడదు ఒకవేళ ఎవరైనా అమ్మినట్లు అయితే తక్షణమే వారి మీద కఠిన చర్యలు ఉంటాయి అని తెలిపారు. కాబట్టి ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించి రైతులకు నాన్యమైన మందులు అమ్మి రైతుల శ్రేయస్సు కోసం పాటుపడాలి అని తెలిపారు. ఈ కాయక్రమములో వ్యవసాయాధికారులు సునీల్ కుమరరెడ్డి,చెన్నారెడ్డి, నాగలక్ష్మి, వ్యవసాయ శాస్త్రవేత్తలు, శివారెడ్డి బయర్ కంపెనీ ఆర్ మ్,సేల్స్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, పులివెందుల, వేముల, లింగాల మండలాల ఎరువులు షాప్ డీలర్లు హాజరైనారు.

## భగవద్గీత సారాంశం ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని మెలగాలి

### కరస్పాండెంట్ రామకృష్ణ



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణం మైదుకూరు రోడ్డులో ఉన్న శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం మరియు సిబిఎస్ఈ పాఠశాలలో శనివారం అత్యంత వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్ వి రామకృష్ణ మాట్లాడుతూ జన్మాష్టమి వేడుకలలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాలైనటువంటి భగవద్గీతకు సంబంధించినటువంటి శ్లోకాలను మరియు వ్యాసరచన, వ్యకృత్వ పోటీలను నిర్వహించామని, మరియు పిల్లల యొక్క వేషధారణలు, ఏకపాత్రాభినయాలు మరియు అనేక రకాలైన సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకర్షించాయి. విద్యా సంస్థ డైరెక్టర్ ఆర్ కళ్యాణి మాట్లాడుతూ అన్ని మతాల మరియు పవిత్ర గ్రంథాల యొక్క సారాంశం ఒకటేనని మా పాఠశాలలో ప్రతి మతానికి సంబంధించినటువంటి కార్యక్రమాలతో పాటు మతసామరస్యానికి వేదికగా శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిలుస్తుందన్నారు. విద్యార్థులు భజనలు,కీర్తనలు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా జన్మాష్టమి రోజున ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుందని, విద్యార్థులంతా కూడా ఎంతో ఉల్లాసంగా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.పాఠశాల ఇంచార్జ్ కేశవ రాయుడు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర బృందం , విద్యార్థినీ విద్యార్థులు. వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఎస్సై మధుసూదన్ రావును కలసిన టిడిపి నాయకులు



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండల ఎస్సై మదుసూదన్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ఇన్చార్జ్ విశ్వనాథరెడ్డి ఎస్సై మధుసూదన్ రావు కు శాలువా కప్పి సత్కరించారు. లింగాల టిడిపి ఇన్చార్జి విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ లింగాల మండలంలో శాంతి భద్రతలు కాపాడాలని ఎక్కడ కూడా కక్షలు గొడవలు లేకుండా చూడాలనికోరారు. ఎస్ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ లింగాల మండల వ్యాప్తంగా ఎక్కడ కూడా ఎలాంటి గొడవలు లేకుండా కక్షలకు తావు లేకుండా గంజాయి జూదం ఇలాంటి వాటిపై ఉక్కు పాదం మోపుతానని ఆయన వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి లింగాల మండల నాయకులు, మహేశ్వర్ రెడ్డి, మాధవరెడ్డి,రామేశ్వర్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి, దివాకర్ రెడ్డి, రామదాసు, లోపటున్నుతల వివేక, పెద్దగుడాల రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ ప్రథమ వార్షికోత్సవం



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు పట్టణంలో శ్రీ లలితాదేవి సమేత శ్రీ జంబులింగేశ్వర స్వామి వారి ప్రథమ వార్షికోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీ జంబులింగేశ్వర స్వామి వారి దేవాలయం పునర్నిర్మాణమైన తర్వాత శ్రీ గణపతి, శ్రీ లలితా దేవి సమేత శ్రీ జంబులింగేశ్వర స్వామి ఇతర పరివార దేవత మూర్తుల ప్రతిష్ట కావించబడి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవం కన్నులు పండుగ జరిగింది. ఈ కార్యక్రమం శనివారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్య హవాచకం, పంచగవ్య పూజ, ఋత్విగవరణము, మహాన్యాస, పూర్వక రుద్రాబి ,షేకం, గణపతి, నవగ్రహ ,రుద్ర ,లక్ష్మీనారాయణ హరి వార హెూవ ,ములు,శ్రీ చండీ కార్యక్రమములు అనంతరం పూర్ణాహుతి జరిగినది. తదనంతరం భక్తాదులందరికీ అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ వేల్లాల భరద్వాజ శర్మ మరియు ఆలయ కమిటీ అధ్యక్షుడు ధనిరెడ్డి ఓబుల్ రెడ్డి కార్యనిర్వాణాధికారి ఆర్. విశ్వనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి బుసెట్టి రమేష్ కుమార్ కోశాధికారి హత్యటి రవీంద్రనాధరావు ఉపాధ్యక్షులు ఎం వెంకట కృష్ణుడు ,కార్యదర్శి గుర్రం శ్రీనివాసులు కమిటీ సభ్యులు మరియు పెద్ద ఎత్తున భక్తాదులందరూ పాల్గొన్నారు.

## రైతులు ఈక్రాప్ తప్పక నమోదు చేసుకోవాలి

ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖరీఫ్ లో పంటలను సాగు చేసే రైతులందరూ ఈ క్రాప్ ను తప్పకుండా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మండల పరిధిలోని తుడమలదిన్నె గ్రామంలో ఈ క్రాప్ నమోదు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ క్రాప్ నమోదు చేసుకోవడం ద్వారా క్రాప్ ఇన్సూరెన్స్, పెట్టుబడి రాయితీ వర్తిస్తాయన్నారు. అనంతరం స్థానిక బస్టాండ్ కూడాలి లో ఎరువుల దుకాణాలను, గ్రోమోర్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎమ్మార్పీ ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విస్డం స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



నందలూరు , మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా నందలూరు మండలం గురజాడ నగర్‌లోని విస్డం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం కృష్ణాష్టమి ముందుస్తూ వేడుకలను నిర్వహించారు. కృష్ణుడి వేషధారణ పిల్లలతో ఉట్టి కొట్టిం చారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ప్రత్యేక అలంకరణ గా నిలిచారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యా ర్థులు తమ ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ రాధ, ఉపాధ్యాయులు సుధా, రెడ్డిశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముందస్తు కృష్ణష్టమి వేడుకలు



నందలూరు, మెజర్ న్యూస్ నందలూరు మండలంలోని శ్రీ అన్నమాచార్య అకాడమీ ఉన్నత పాఠశాలలో ఘనంగా ముందస్తు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుక లను ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల కరస్పండెంట్ సమ్మెట శివప్రసాద్, డైరెక్టర్ మాడపూరి హేమలతలు శ్రీ కృష్ణ జన్మాష్టమి విశిష్టతను తెలియ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులచే శ్రీ కృష్ణుడు, గోపికల వేషధా రణ చేయించి వారిచే నాట్యం చేయించారు. అనంతరం చిన్నికృష్ణులచే ఉట్టిని కొట్టించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాంజ నేయులు, డైరెక్టర్ ఉమా మహేష్ అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

# ప్రత్యూషలో కృష్ణాష్టమి వేడుకలు



పుల్లంపేట , మేజర్ న్యూస్ శ్రీ ప్రత్యూష హైస్కూల్ నందు శ్రీ కృష్ణాష్టమి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకలకు బాలబాలికలు కృష్ణుడు, గోపికల వేషధారనతో ఆలరిం చారు. పిల్లలందరి చేత ఉట్టి కొట్టే కార్య క్రమాన్ని కూడా నిర్వహించారు. ఆ తరు వాత పిల్లలకు పండ్లు, కృష్ణుడికి ఇష్ట మైన అటుకులు పంచిపెట్టారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, రవీంద్రబాబు, రాధ, బాబి, గంగ, దివ్య, శ్రావణి, సుజాత, స్వప్న మొదలగు వారు పాల్గొన్నారు. వేడుకలను పిల్లల తల్లిదండ్రులు ఉత్సాహంగా తిలకించారు.

# డాల్ఫిన్డేల్ పాఠశాలలో కృష్ణాష్టమి




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని డాల్ఫిన్డెల్ పాఠశాల నందు కరస్పాండెంట్ పంజం సుకుమార్ రెడ్డి సృజిని ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో సత్యభామల కోలా హలాలను అద్భుతంగా ఉపాధ్యాయులు రూపొందించారు. అనంతరం వారు వేసిన వేషాలు కట్టుబాట్లు అందరినీ ఆకట్టుకునే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా పంజం సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల నందు అన్ని పండగలను నిర్వహిస్తామని పండుగ 1వివరాలను ఇతర తరాలకు గుర్తుండేలా చిన్నారులను రూపొందించడం జరుగుతున్నదని ఆయన అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలకుమార్, చగయ్య, తో పాటు డాల్ఫిన్ డేల్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి



రాయచోటి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లాలోని రాయచోటి పటం నందు బీసీ భవన్‌లో శని వారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం నాగే శ్వరరావు అధ్యక్షతన కొన్ని తీర్మా నాలు చేయడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించాలని కార్యవర్గం డిమాండ్ చేసింది. పేద పిల్లల ఉద్యోగ స్కిల్ డెవలప్మెంట్ కోసం స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయాలని, బీసీల కమ్యూనిటీ భవన్ ఏర్పాటు చేయా లని కోరడం జరిగింది. స్టడీ సెంటర్లను రాజంపేట మదనపల్లి రాయ చోటి మూడు ప్రాంతాల వారికి అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని తీర్మానించింది. సమావేశంలో జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగేశ్వర రావు మాట్లాడుతూ దేశంలో ఓబీసీల రిజర్వేషన్ 1990లో బిపి సింగ్ గవర్న మెంట్ నందు ఆమోదించబడినదని మండల కమిషన్ ఏర్పాటుచేసి దేశంలో దాదాపు 3743 కులాల వెనకబడి తరగతులు ఉన్నారని గుర్తించా మన్నారు. హిందువులు 63.4 శాతం హిందూ కులాలు ముస్లిం మైనార్టీలు 8.3 శాతం ఉన్నట్లు గుర్తించారన్నారు. సమావేశానికి గౌరవ అధ్యక్షులు నర సింహచారి జిల్లా మహిళా అధ్యక్షురాలు రవణమ్మ కార్యదర్శి ఇమామ్ గౌరవాధ్యక్షులు మొహమ్మద్ పురుషోత్తం ఉపాధ్యక్షులు నాగార్జునచారి వెంకట రమణ తిప్ప య్య ట్రెజరర్ సుధాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వరయ్య యువజన సం ఘం అధ్యక్షుడు బాలగిరి హబీబుల్లా కార్యదర్శి వెంకటేష్ రాయచోటి తాలూకా కార్యవర్గ సభ్యులు, రాయచోటి తాలూకా ప్రెసిడెంట్ సంచుల ఖాదర్‌బాషా రమేష్ ధర్మ శెట్టిపల్లి రెడ్డయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు పి రెడ్డయ్య శ్రీరాములు, జిల్లా రాయచోటి తాలూకా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సామూహిక శ్రీవరమహాలక్ష్మీ వ్రతం



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మదనపల్లి మండలం, చిప్పిలి గ్రామం చిట్టి అన్నవరంలో వెలసిన శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయం నందు శ్రీలక్ష్మి గాయ త్రి మహిళా మండలి ఆధ్వర్యంలో మదనపల్లె అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయం కమిటీల సంయుక్త సహకారంతో శుక్రవారం సాయంత్రం సాము హిక శ్రీవరమహాలక్ష్మి వ్రతం ఆధ్యాత్మిక వాతావరణంలో కన్నుల పండుగగా నిర్వహించినట్లు అధ్యక్షురాలు అప్పలభట్ల శ్రీలత సురేష్, ప్రధాన కార్యదర్శి ఉప్పెనెల్లి విజయ రామమూర్తి, సమన్వయకర్త వైద్యం లలిత పరమేశ్వరీ రామకృష్ణ శర్మ తెలిపారు. ఇళ్లలో శ్రీవర మహాలక్ష్మీ వ్రతాన్ని చేసుకోలేక పోయిన వారి సౌకర్యా ర్థం శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయం నందు ఈ కార్యక్రమాన్ని లోకకళ్యా ణార్థమై నిర్వహించినట్లు చెప్పారు. సామూహిక శ్రీవరమహాలక్ష్మీ వ్రతం కార్య క్రమంలో మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు మునిగోటి రమాదేవి కృష్ణమూర్తి, గౌరవ సలహాదారులు వైద్యం సుబ్బలక్ష్మమ్మ, కార్య నిర్వాహక సభ్యు రాండ్లు మునిగోటి ఉమాలక్ష్మీ శ్రీనివాస శర్మ,ఆలూరు కళ్యాణీ శ్రీకర్, వేదాంతం సుచిత్ర చంద్రశేఖర్, నూకల గాయత్రీ కామేశ్వర రావు,మునిగోటి విజయలక్ష్మి చంద్రశేఖర్, మోక్షగుండం ఉత్పల మురళీ, ఆలయ పాలక మండలి అధ్యక్షుడు కంచేపల్లి అమరనాథ్, కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ,అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య పూర్వ అధ్యక్షుడు, ఆలయ ధర్మకర్త మునిగోటి శ్రీనివాస శర్మ, విరూపాక్షం దివాకర్, మోక్షగుండం మురళీ ధర్, ఆలయ అర్చకులు ఫణితేజ శర్మ పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**ఆదిత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి వెల్లడి**



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పట్టణం సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మదనపల్లి వాలంటరీ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి ప్రసంగిస్తూ రక్తదానం ప్రాణదానంతో సమానమని అలాగే అన్నిదానాలలో కెల్లా రక్తదానం చాలా గొప్పదని,అందరూ రక్తదానం చేయడం వలన ఎంతోమంది ప్రజల ప్రాణాలు కాపాడవచ్చని కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ బాబు మాట్లాడుతూ ఎవరైనా ప్రమాదాల బారిన పడినప్పుడు రక్తం చాలా ఉపయోగపడుతుందని రక్తదానం ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో 92 మంది విద్యార్థులు అధ్యాపకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# విభిన్న రుచులతో వినియోగదారుల మనసు దోచుకోవాలి



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని శేషసాయి కళ్యాణ మండపం ఎదురుగా, రామారావు కాలనీకి వెళ్లే దారిలో కొత్తమాచు లోకేష్, సలామత్, గోవర్ధన్ నూతనంగా నిర్మించిన మామ్స్ కిచెన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను తెలుగు దేశం యువ నాయకుడు జునైద్ అక్బరీ ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే షాజ హాన్ బాషా తనయుడు జునైద్ అక్బరీ,తెలుగుదేశం నాయకులు మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జునైద్ అక్బరీ మాట్లాడుతూ పట్టణంలో మామ్స్ కిచెన్ ఫ్యామిలీ రెస్టారెంట్ మాంసా హార భోజన ప్రియుల ఆదరాభిమానాలతో దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి లోకి రావాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మాంసా హార ప్రియులకు మా రెస్టారెంట్ నందు విభిన్న వంటకాలు అందు బాటులో ఉన్నాయన్నారు. వినియోగదారులకు రుచి, శుచికరమైన వెరైటీలు అందిం చడమే తమ లక్ష్యమన్నారు. రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన టిడిపి యువనాయకులు జునైద్ అక్బరీ, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాటకొండ మధు బాబు, యర్ర బల్లి వెంకట రమణ రెడ్డి, జోళపాలెం దేవేంద్ర (చిన్ని), కమాలమర్రి కృష్ణ, జెసిబి మధుసూదన్ రెడ్డి, ఒంటి కొండ వెంకటేష్, కరీముల్లా, జంగాల వెంకట రమణ, కదిరి రాజ్‌కుమార్, పెంచుపాడు స్వామి, పూల మురళి, గండికోట గణేష్ బాబుతోపాటు నాయకులు, కార్యకర్తలు నిర్వాహకులు పాల్గొన్నారు.

# రెండు గ్రూపులకు క్రైస్తవాస్తులను అమ్మే హక్కు లేదు

## ప్రొటెక్షన్ గ్రూప్ నాయకులు కే. దేవానంద్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రాయలసీమ జిల్లాల్లో ఉన్న ఎస్ఏఎల్‌సి చర్చి ఆస్తులను అమ్మే హక్కు జయరావుకు, విజయ్ కుమార్ వర్గాలకు పూర్తి స్థాయిలో అమ్మే హక్కు లేదని ఇరువర్గాలు ఏదో ఒకటి నిర్ణయించుకొని ఎన్నికలు జరిగితేనే తుది నిర్ణయం తీసుకోవాలని చర్చి ఆస్తుల రక్షణ నాయ కులు కే, దేవానంద్ అన్నారు. రైల్వే కోడూరు పట్టణంలోని మిషనరీ బంగ్లాను ఐదు రోజుల క్రితం రియల్ ఎస్టేట్ వ్యాపారులు గోడను కూల్చిన విష యం తెలుసుకొని ఆయన పరిశీలించారు. బాధితులైన క్రైస్తవులు చేపట్టిన నిరాహార దీక్షను పరిశీలించి వారికి ధైర్యాన్ని చెప్పారు. 12 సమస్తులు ఎస్ఏఎల్‌సి ద్వారా ఉన్నాయని కేవలం బోగస్ పత్రాలతో ఆస్తులను అతి తక్కువ ధరకు అమ్మేందుకు రెండు వర్గాలు పోటాపోటీగా పనిచేస్తున్నాయని ఇటువంటి వాటిని రియల్ ఎస్టేట్ వ్యాపా రులు నమ్మవద్దని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం గూడూరులోనే విజయ్ కుమార్ వర్గాన్ని పూర్తిస్థాయిలో అణిచివేసామని ఆయన అన్నారు. కేవలం ఈ వర్గం మోడరేట్ బిషప్ ఆరాధన జరుపుకు నేం దుకు మాత్రమే హక్కులు ఉన్నాయని ఆస్తులు అమ్మడానికి వీరికి ఎటు వంటి అప్పులు లేవని ఆయన అన్నారు. ఏఎల్‌సి 1960 వరకు ఎస్ ఎల్ సి వారికి అప్పగించారని కేవలం విద్యా వేదాంత సంబంధమైన సొసైటీస్ ద్వారా వీటిని అమ్ముకుండా ఉండాలని ఈ విషయాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు తెలుసు కోవాలని అన్నారు. వీటిపై తిరుపతి నందు 200 /2020 నెల్లూరు మరియు గూడూరు ప్రాంతాలలో రిజిస్టర్ల టిఆర్ ఏర్పాటు చేసిన నిబంధనలో రెండు వర్గాలకు చోటే లేదని ఆయన అన్నారు. ప్రతి ప్రాంతంలోనూ వీరు అక్ర మంగా ఆస్తులు అమ్మి సొమ్ము చేసుకుని విలాసాలు గడుపుతున్నారని ఈ విష యాన్ని అన్ని సంఘాలలో వ్యతిరేకాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా అన్న మయ్య జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని అక్రమంగా అమ్ముతున్న మిషనరీ ఆస్తులను కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో వేడుక రాజరత్నం, కూని చంద్రయ్య, భాస్కర్, సంతోష్, జోసఫ్ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ని కలసిన టీడీపీ మైనార్టీ నాయకులు



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్త కోట తహసీల్దార్ శ్రీధర్‌రావును తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీధర్‌రావుకి టీడీపీ మైనార్టీ నాయకులు శాలు వా కప్పి, సన్మానించి, బొకేలు అందజేశారు. కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ మైనార్టీ అధ్య క్షులు రియాజ్ అలీఖాన్, టీడీపీ సీనియర్ మైనార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ పాగొండ షమీ ఉల్లా, అమీర్ భాష, ఇమాం సాబ్, తాజ్ బాబా, టైలర్ అహ్మద్, మహమ్మద్, దేవలచెరువు మహమ్మద్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

## ఉదయం 6 గంటల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి



రాయచోటి,మేజర్ న్యూస్ : రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఉదయం 6 గంటల నుంచి అర్జీలు స్వీకరిస్తూ సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నారు. శనివారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లె లోని తమ నివాసం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఉదయం 6 గంటల నుంచి ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో మంత్రివర్యులకు విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ముఖ్య ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా దర్బార్ ద్వారా స్వీకరించిన అర్జీలను అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.

# క్రీడలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి

## రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి





రాయచోటి, మేజర్ న్యూస్ : క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవం సందర్భంగా అండర్ 17 విభాగంలో వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి రాష్ట్ర రవాణా యువ జన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల కు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని విద్యార్థులు క్రీడలలో పాల్గొని రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. విద్యార్థులు చదువు పైనే కాకుం డా క్రీడలలో కూడా రానించి ఉన్నత స్థాయికి ఎదగా లన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని రంగాలలో మొదటి ప్రాధాన్యత నిస్తోందని క్రీడాకారులు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అంది పుచ్చు కోవాలన్నారు. ఈ క్రీడా పోటీలలో ఓడిని వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే క్రీడల లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా వివిధ ఆటల పోటీలలో గెలుపొం దిన వారికి మంత్రివర్యులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

# రాజు స్కూల్‌లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు





రాజంపేట టౌన్, మేజర్ న్యూస్ ఈనెల 26న కృష్ణాష్టమిని పురస్కరించు కొని శనివారం రాజంపేట రాజు స్కూల్ లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక మంది శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలతో సందడి చేసి అలరించారు. పలువురు విద్యార్థులు చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్టి కొట్టే సమయంలో విద్యార్థుల ఆనందానికి ఆకాశమే హద్దు అయింది. ఇదిలా ఉంటే అనేక మంది తల్లిదం డ్రులు తమ పిల్లలు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేయడం చూసి మురిసి పోయారు. ఈ సందర్భంగా సీఈవో రఘురామరాజు మాట్లాడుతూ రాజు విద్యాసంస్థల్లో చదువుతోపాటు, సంస్కృతి, పండుగల విశిష్టత, క్రీడలు అన్నిటికీ అధిక ప్రాధాన్యత ఉంటుందని, ప్రతి ఒక్కరు చదువుతోపాటు సమా జంలో జరిగే ప్రతి విషయాన్ని తెలుసుకోగలిగేలా విద్యాబోధన ఉంటుందని, అందుకే కృష్ణాష్టమితో పాటు ఇతర పండగలను కూడా పాఠశాలల్లోనే గెలుపు తో విద్యార్థులకు ఆత్మీయ భావాన్ని పెంపొందిస్తున్నామని ఆయన తెలియ జేశారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మోహన్ రెడ్డి, చిన్న తరగతుల ఇంచార్జీ హబీబ్, కృష్ణ వేణి, రతిదేవి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బిల్లులు లేని బంగారం పట్టివేత

## 1.05 కోట్లు విలువైనట్లు నిర్ధారణ



కడప క్రైమ్, మేజర్ న్యూస్: కడప పట్టణ పరిధిలో కుమారు రూ. 1.05 కోట్లు విలువ చేసే బంగారాన్ని శనివారం పోలీస్ అధికారులు పట్టుకున్నారు. వాటికి ఎలాంటి బిల్లులు లేనట్లు నిర్ధారించారు. వివరాలిలావున్నాయి. ఎస్.పి శ్రీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, కడప సబ్ డివిజనల్ ఇంచార్జ్ పోలీస్ అధికారి, అదనపు ఎస్పీ వెంకట రాముడు ఉత్తర్వుల మేరకు శనివారం ఉదయం 6.00 గంటలకు ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి రాబడిన సమాచారం మేరకు నేను, ఎస్ ఐ అమర్నాథరెడ్డి, సిబ్బంది తోటి రెండో గాంధీ బొమ్మకు వద్దకు వెళ్లి వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా, ఒక వ్యక్తి మోటార్ సైకిల్ మీద బ్యాగ్ తగిలించుకొని వస్తూ ఉండగా, అనుమానం తోటి అతన్ని ఆపి పెద్దమనుషుల సమక్షం లో తనిఖీ చేయగా, అతని పేరు దేశ్ ముఖ్ భరత్ రాజ రావ్, వయస్సు. 41 సం., తండ్రి. రాజారామ్, బికెఎమ్ స్ట్రీట్, కడప నగరం అని చెప్పినాడు. అతని వద్ద ఉండిన బ్యాగ్ ను సోదా చేయగా అందులో 1 కిలో 560 గ్రాముల బరువు గల బంగారం ( బంగారు బిస్కెట్లు మరియు బంగారం కడ్డీలు) ఉండినవి. ఇన్స్పెక్టర్ అయిన నేను సదరు బంగారు గురించి బిల్లులు చూపించమని అడుగగా, అతను బంగారం కు సంబంధించిన ఎలాంటి బిల్లులు లేవని, జిఎస్టీ కట్టకుండా బిజినెస్ చేస్తూ ఉన్నాను అని చెప్పినాడు. కావున, దేశ్ ముఖ్ భరత్ రాజ రావ్ బంగారం ను బిల్లులు లేకుండా మరియు జిఎస్టీ కట్టకుండా బ్లాక్ లో అమ్ముతూ ఉన్నందున, పై బంగారంను పంచనామా ద్వారా స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం ఇంకమ్ టాక్స్ డిపార్టుమెంటు, తిరుపతి వారికి రిపోర్ట్ ద్వార అప్పగించిన్నట్లు పోలీసులు తెలిపారు.

# సగిలేరు నది పై బ్రాహ్మణపల్లె,చెన్నుపల్లె రోడ్డు బ్రిడ్జ్ నిర్మాణం కలేనా..

## పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం



కలసపాడు: మేజర్ న్యూస్ : కలసపాడు మండలం నందలి పాత రామా పురం సమీపంలో సగిలేరు పై బ్రిడ్జి నిర్మాణం గురించి ప్రజలు వ్యవ సాయ దారులు రైతులు ఎంతోఆశతో ఎదురు చూస్తున్నప్పటికి ,ప్రభుత్వ అధికా రులు ప్రజా ప్రతినిధులు పట్టించు కోవడం లేదని అవేదన వెళ్ళబుచ్చడం జరిగింది. అయితే పాలక ప్రభుత్వం, అధికారులు ప్రజా ప్రతినిధులు గత ఏడాది కాలంగా ఎదురు చూస్తున్న రైతులకుఎలాగైనా సగిలేటి మీద బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉంటామని ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తమ మాటల గురించి వివరించడం ప్రభుత్వ అధికారులవంతైంది. ఇటీ వల జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలానికి విచ్చేసిన వారం దరికీ స్థానిక ప్రజలు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజా ప్రతినిధులకు తెలియ జేశారు. మండల ప్రజలు వ్యవసాయ దారులు రైతులు.,వ్యాపారస్తులు,వాహన చోదకులు బాటసారులు, అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై మండలం లో అతి ముఖ్యమైన బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచి రైతులకు న్యాయం చేయాలని,మండల కేంద్ర మైన కలసపాడు నుండి 30 కిలోమీటర్ల పైగా దూరంలో ఉంటున్న గ్రామా లకు సంబంధించి చెన్నుపల్లే ,గోపవరంపల్లె, బ్రాహ్మణపల్లె గ్రామాల నుండి ప్రజలు ప్రయనిం చాలంటే ఎన్ని అవస్థలు పడుతున్నారో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకే ఎరుకని వారు వాపోతున్నారు.మండలలోని పుల్లారెడ్డిపల్లె వైపు నుండి 15 కిలోమీటర్లు చెన్నుపల్లె నుండి బ్రాహ్మ ణ పల్లె మీదుగా కలస పాడుకు 11కిలోమీటర్లు కాగా, పుల్లారెడ్డిపల్లె నుండి చెన్నుపల్లెకు15 కిలోమిటర్లుంది, రాజుపాలెం నుండి 3 కిలోమీటర్లు ఉంటుంది.అలాంటి పరిస్థితుల్లో ఓ వైపు ఎన్నికల రణరంగం,మరో వైపు చెన్నుపల్లె,బ్రిడ్జి నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నారని, బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి ఎన్నికల కమిషన్ ఒప్పుకుం టుందా అని ఇది నిజమా లేక కలా అని రైతన్నల మనస్సు లో గుబులు పుట్టించే మాట, ఇది నిజమా ? ఎన్నికల ప్రచారమా?అని కూడా ప్రజలు మాట్లాడ కుండా మౌనంగా ఉండిపోయారు. ఏది ఏమైనా బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్న అధికారులు రైతుల చిరకాల కోరిక మేరకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టి త్వరలో రాకపోకలకు ఆటంకం లేకుండా చేసి రైతులను ఆదుకోవాలని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# వశిష్ట చైతన్య స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు



సుండుపల్లి మేజర్ న్యూస్ సుండుపల్లి మండల కేంద్రంలో వెలిసిన వశిష్ట హైస్కూల్, చైతన్య స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో శనివారం రోజు ముందస్తు శ్రీకృ ష్ణాష్టమి చిన్నారులతో నిర్వహించారు. నాగలచవితి, వరలక్ష్మీ వ్రతం, రాఖీ పండుగ అనంతరం ఘనంగా జరుపుకునే వేడుక శ్రీకృష్ణాష్టమి వేడుకలను మాస్కూల్ చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషా ధారణలో శ్రీకృ ష్ణుడిపై ఉన్న భక్తి భావాన్ని మా స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులు కనబరచడం ఎంతో ఆనందంగా విషయమని వశిష్ట చైతన్య స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ రెడ్డయ్య రాజు తెలిపారు. వైష్ట హైస్కూల్ చైతన్య స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు చదువు, క్రమశిక్షణతో పాటు వారిలో ఉన్న ప్రత్యేక మైన స్కిల్ ను గుర్తించి వారిని ప్రోత్సహించడంలో మాస్కూల్లో పనిచేసే ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందుండి కృషి చేస్తున్నారని,ఆ కృషి ఫలితమే ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించామని తెలిపారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలను అరికడతాం

## రాజంపేట డిఎస్పి సుధాకర్



రాజంపేట, మేజర్ న్యూస్ మట్కా, గాంబ్లింగ్, కోడి పందేలు లాంటి అసాంఘిక కార్యకలాపాలు అరికడతామని రాజంపేట డీఎస్పీ సుధాకర్ అన్నారు. రాజంపేట సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో శనివారం తన కార్యాలయంలో డీఎస్పీ క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. దర్యాప్తులో వున్న కేసులను త్వరితగతిన ముగించి, సంబందిత కోర్టులో చార్జ్ షీట్ వేయాలని కోరారు. వాహనాలను తనిఖీ, దొంగతనాలను అరికట్టాలని, పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా మాట్లాడాలని కోరారు.

# ప్రతి అమ్మ పేరిట ఒక మొక్క నాటాలి



రామాపురం మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పతి అమ్మ పేరిట ఒక మొక్కను నాటాలని కడప డివిజన్ పరిధిలోని ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎస్ షకీలా అహ్మద్ అన్నారు. మండలం లోని గువ్వల చెరువు ఘాట్ రోడ్డులోని ఇకో అరణ్య పార్క్ టూరిజం వద్ద శనివారం 30 రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘాట్ రోడ్డులో ఈకో అరణ్య టూరిజం పార్కును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది అన్నారు. ఇక్కడ పార్కు తయారు చేస్తే చుట్టుపక్కల రాష్ట్రంలోని టూరిజం ప్రజలు చూడడానికి ఎంతో చక్కగా ఉంటుందన్నారు. ఈ పాలకొండలు మధ్యలో ఘాట్ రోడ్డులో మంచి వాతావరణం చక్కటి పచ్చటి కొండలు వచ్చినవారికి ఎంతో ఆనందాన్ని ఇస్తాదనీ అన్నారు. ఈ ప్రాంతాన్ని టూరిజం గా చేయాలని ప్రభుత్వం ఉద్దేశం అన్నారు. ఈ ప్రాంతం చల్లటి వాతావరణంతో పచ్చటి పాలకొండలు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈ పార్క్ నందు నీడనిచ్చే చెట్లను పూల మొక్కలను నాటడం జరిగిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఫారెస్ట్ ఎఫ్‌బిఓ. భాష. మద్దిమడుగు తూర్పు బీట్ ఫారెస్ట్ సిబ్బంది. టిడిపి నాయకుడు చీకటి హరిప్రసాద్. గువ్వల చెరువు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శివపార్వతి హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

## చిన్ని కృష్ణుడు గోపికలతో అలరించిన నృత్యాలు







పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండల కేంద్రంలోని శ్రీ శివ పార్వతి హైస్కూల్ నందు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు.

ముందస్తు కృష్ణాష్టమి వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ సోము బాలాజీ బాబు, అకాడమిక్ ఇంచార్జ్ సోము నిత్యానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణాష్టమి భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడ తారు. ఊయల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహమును పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడతారు.

పుర వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు. అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళు' అని పిలుస్తారు. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పింది. కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించింది.. దుష్టశిక్షణ.. శిష్ట రక్షణ... అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారు కృష్ణభగవానుడు. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన. మహా భాగవతం కథలను విన్నా... దృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి. ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు. వివిధ రూపాల్లో, సంప్రదాయాలతో భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి. ఎంతో భక్తి శ్రద్ధలతో విద్యార్థులు ఉపాధ్యాయులు రాధా కృష్ణులను వివిధ రకాల పుష్పాలతో అలంకరించడం జరిగినది, తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు ఉట్టికొట్టు పోటీలు మహిళలు ప్రత్యేకంగా పాల్గొ నడం జరిగినది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి, అలీ, రమణ, రేఖ,మహేశ్వరి, మల్లేశ్వరి, గీత, చిత్ర, సుజాత, వనజ, స్వాతి, సుమలత, శిరీష ,జ్యోతి నాగమణ, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# సమయపాలన పాటించని ఎంపీడీవో, కార్యాలయ సిబ్బంది



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రభుత్వ అధికారుల పనితీరు ప్రజలకు అందుబాటులో ఉండాలే కానీ చిట్వేలి మండలంలో అందుకు విరుద్ధంగా కనబడుతుంది శనివారం సాయంత్రం మూడు గంటలకు డిఆర్‌డిఏ కార్యాలయంలోనూ ఎంపీడీవో కార్యాలయం లోనూ కార్యాలయ సిబ్బంది పూర్తిగా కార్యాలయంలో అందుబాటులో లేకుండా పోవడం తో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు ప్రతి ఉద్యోగి తన విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తే ఖచ్చితంగా సమస్యలు తీరుతాయి ఎప్పుడైతే విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యమవుతుంది ప్రభుత్వ ఉద్యోగాలు లేక అనేక మంది నిరుద్యోగులు ఎదురు చూస్తూ ఉంటే దురదృష్టం ఉద్యోగాలు ఉన్నవారు వారి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని మండల ప్రజలు తీవ్ర ఆందోళన ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి ఉన్నతాధికారులు చిట్వేలి అధికారుల పనితీరును పట్ల తక్షణమే చొరవ చూపి చర్యలు తీసుకుంటార ప్రజలుని విజ్ఞప్తి చేస్తున్నారు



# బిజెపిని సంస్థాగతంగా బలోపేతం చేద్దాం

## - భాజపా జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ పిలుపు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం రాజంపేట జిల్లా కార్యశాల సాయి లోకేష్ అధ్యక్షతన శ్రీకృష్ణ కళ్యాణమండ పంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సాయిలోకేష్ మాట్లాడుతూ జిల్లాలోని పార్టీ నాయకులు అందరూ వారివారి శక్తి మేరకు ఇప్పుడున్న వాతావరణన్ని అనుకూలంగా మార్చుకొని ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో భార తీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేసి ఏపీలో రాజంపేట పార్లమెం టులో అత్యధిక సభ్యత్వాలని చేయాలని కోరారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియని ఎలా చేయాలో వివరిస్తూ మిస్డ్ కాల్ ద్వారా క్యూఆర్ కోడ్ ద్వారా సభ్యత్వ నమోదులు అత్యధికం చేయాలని, ఏ ఇంటికి వెళ్లిన కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారని వారిని గుర్తించి వారితో భారతీయ జనతా పార్టీ యొక్క విశిష్టతని తెలియజేసి సభ్యత్వం తీసుకునేలాగా ప్రోత్సహించాలని, తద్వారా ఒక విభిన్నమైన సిద్ధాంతపరమైన భారతీయ జనతా పార్టీని రాష్ట్రం లో ఉన్న స్థానంలో నిలబెట్టడానికి కృషి చేయాలన్నారు. గతంలో కూడా పార్టీ అత్యధిక శాతం ఓట్లను ఓట్లను పొందిందని రాజంపేట పార్లమెంటులో ఉన్న వాతా వరణాన్ని ఉపయోగించుకొని ప్రతి కార్యకర్త అత్య ధిక శాతం సభ్యత్వాలు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష నాయుడు, నంద్యాల పార్లమెంట్ ఇంఛార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంటల సురేష్, రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చంద్రమౌళి,కో-ఆపరేటివ్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గోపాల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,కృష్ణ యాదవ్,అశోక్ గజపతిరాజు,కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్ కుమార్,మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్,బిజెపి పట్టణ అధ్యక్షులు రవికుమార్, అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, వేణు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యం భద్రం



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: వర్షాకాలంలో ఇన్ఫెక్షన్లు ఎక్కువగా వస్తుంటాయి. కావాలనే వర్షంలో తడుస్తుంటార్ను సాధారణంగా చిన్నపిల్లల్లో ఇమ్యూనిటీ తక్కువ్న దాంతో జలుబు,దగ్గు,జ్వరాల,భారిన పడతార్ను ఈ కాలంలో ఇంట్లోనే కాదు,ఇంటి పరిసర ప్రాంతాల్లో కూడా శుభ్రంగా ఉండేలా చూసుకోవాల్ని తరచూ డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లి కంటే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వీలైనంత వరకు పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చ్ను వర్షం కాలంలో రోగ నిరోధక శక్తిని ఇచ్చే ఫుడ్ ఇవ్వాల్ని తినే పదార్థాలలో విటమిన్ సి ఉండేలా చూసుకోవాల్ని ఈ ఈ రోజుల్లో పిల్లలు పానీపూరి మిర్చి బజ్జీ లాంటివి ఎక్కువగా తింటున్నారు. చిరుతిళ్లు బయటవి కాకుండా ఇంట్లో వండి పెట్టడం మంచిది.

## ఇంటర్ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



తొండూరు ,మేజర్‌న్యూస్ : స్థానిక తొండూరు గ్రామంలో జూనియర్ కలశాలో శనివారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం అందిన 90 ఉచిత బ్యాగులు కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్ రావు పంపిణీ చేశార్ను ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంతో పట్టు దలతో క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి కష్టపడి మంచి ఫలితాలు సాధిస్తే మంచి ఉద్యోగాలు అవకాశాలు కలుగుతాయని విద్యార్థిని విద్యార్థు లను ఉద్దేశించి సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరు డిఎస్పిని కలసిన ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక ప్రతినిధులు



గోపవరం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక వ్యవస్థాపక అధ ్యక్షులు వంగిపురం రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మైదుకూరు డిఎస్పిగారిని తన కార్యాలయం నందు కలసిన సందర్భంగా సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాజేంద్ర ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపి అనం తరం శాలువా పూలమాలలతో దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షులు వంగిపురం రెడ్డన్న బృందం డీఎస్పీని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని స్థానిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసు కువస్తే వెంటనే పరిష్కరిస్తానని ఆయన,పేర్కొన్నారు.అనంతరం, రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డన్న మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాలకు సంబంధిం చిన భూసమస్యలు అధికంగా ఉండడంతో గ్రామీణ ప్రాంతాలలో ఇబ్బందు లూ పడుతున్నారని ఇప్పటికి భూ సమస్యలు పరిష్కారానికి రెవిన్యూ అధికా రులు చొరవ తీసుకోవడం లేదని ఆరోపించారు. మైదుకూరు డివిజన్ పరిధిలో భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. టీడీపి యస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గన్నెపాటి మల్లేష్, ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు చిన్న ఓబిగాండ్ల ఓబయ్య , దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రటరీ యోహాను,జిల్లాఉపాధ్యక్షురాలు కే.లక్ష్మీదేవి యస్సీ సెల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవర ఓబులేసు, విద్యార్థి నిరుద్యోగ విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ యువ నాయకుడు బింగి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## వంతెనపై చెట్లు తొలగించండి



తొండూరు మేజర్‌న్యూస్ : పులివెందుల – ముద్దనూరు ప్రధాన రహదారి మధ్యలో ఇనగలూరు గ్రామం వద్ద ఉన్న మొగమూరు వంతెన పై ప్రతి ఉన్న పిల్లర్ వద్ద పగుళ్లు వచ్చి అక్కడ చెట్లు పెరుగుతూ వస్తున్నాయ్ను కానీ అక్కడ ఎటువంటి ప్రమాదకరమైన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ఆవేదన చేస్తున్న వాహన చోదకులు ఉన్నత అధికారులు వెంటనే స్పందించి రేడియం స్టిక్కర్లు,సూచిక బోర్డు లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

## నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టండి

**టిడిపి శ్రేణులు కమిషనర్ రమణారెడ్డికి ఫిర్యాదు**



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని టిడిపి నాయకులు బ్రాహ్మణపల్లి వెంకట రామిరెడ్డి మా భాష కాసింలు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి దృష్టికి తీసు కువెళ్లారు ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నగరగుట్టలో నీటి సమస్య ఉండడంతో తెలుగుదేశం పార్టీ నాయ కులు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులు నగరగుట్టలో పర్యటించి నీటి సమస్యను ప్రజలతో విచారిం చిన తర్వాత వారం రోజుల్లో నీటి సమస్యను పరిష్కరిస్తానని మున్సిపల్ కమి షనర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు చేసుకోండి

పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల జూనియర్ కళాశాలలో ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సు సంబంధించి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ లీలాధ రెడ్డి తెలిపారు. 2024 25 సంవత్సరానికి సంబంధించి ఖాళీగా ఉన్న ఎం పి హెచ్ డబ్ల్యు అధ్యాపకు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. బిఎస్సి నర్సింగ్ పూర్తి చేసిన వారికి ఈ అవకాశం కల్పిస్తామన్నారు. ఆగస్టు 30 తారీఖు లోపు దరఖాస్తు పూర్తి చేసి జూనియర్ కళాశాలలో అందజేయాలన్నారు.

## అంజన్న ఆలయంలో కడియాల లక్ష్మీనారాయణ అన్నదాన కార్యక్రమం



చక్రాయపేట మేజర్ న్యూస్ : చక్రాయపేట మండలం గండి క్షేత్రం అంజన్న ఆలయంలో శనివారం కడియాల లక్ష్మి నారాయణ కడియాల నాగజనార్ధన వారి కుటుంబ సభ్యులు కలసి అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అన్నదాతలు మాట్లాడుతూ శ్రావణమాస మూడవ శనివారం గండిక్షేత్రంలో ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందడం సంతోషాన్ని కలిగిస్తోందని, వాటిలో భాగంగా తన వంతు సహకారంగా శ్రావణ మాసాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం స్వయంగా తన చేతుల మీదుగా చేపట్టడం స్వామి వారు కల్పించిన అదృష్టంగా భావించడం జరుగుతుందని, స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులందరి కోరికలు భగవంతుడు తీర్చి ఆనందింప చేయాలని అంజన్నను వేడుకోవడం జరుగు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కడియాల వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేదాస్ స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**కృష్ణుడు గోపికల వేషధారణలో విద్యార్థులు**



వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వేదాస్ పబ్లిక్ స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు, ప్రిన్సిపల్ ధర్మ ధీరజ్ కుమార్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు కృష్ణుడు గోపికలు వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులకు కృష్ణాష్టమి యొక్క విశిష్టతను, కృష్ణుడు గురించి, మహాభారతం గురించి విద్యార్థులకు వివరించారు, తల్లిదండ్రులు తమ బిడ్డలను కృష్ణ గోపికల అలంకరణలలో చూసి ఆనందించారు..

## బైపాస్ రోడ్డు మరమ్మత్తులు చేయించాలి సీ.ఐ.టీ.యు డిమాండ్



ఖాజీపేట మేజర్ న్యూస్ : కడప జిల్లా ఖాజీపేట మండలం టీచర్స్ కాలనీలోని రోడ్డు మార్గంలో బైపాస్ లో వెళ్లాల్సిన వాహనాలు టీచర్స్ కాలనీలోని రోడ్డు మార్గంలో వెళ్లడం ద్వారా విద్యార్థులు ముసలి వాళ్లు చాలా భయాందోళన చెందుతున్నారు. గతంలో టీచర్స్ కాలనీ రోడ్డు మార్గంలో వాహనం కింద ఒక విద్యార్థి పడి మృతి చెందడం జరిగింది.కావున సుంకేసుల నుండి ఖాజీపేట కి బైపాస్ రోడ్డు నందు గుంతలు ఏర్పడి రోడ్డు ఘోరంగా తయారి అవ్వడం జరిగింది కావున అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయించి టీచర్స్ కాలనీ వెళ్లే వాహనాలు అన్ని కూడా నుండి కాజీపేటకు వచ్చే బైపాస్ రోడ్డు వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలని కోరడమైనది లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని సిఐటియు మండల నాయకులు రాజశేఖర్ తెలిపారు.

## గోకనపల్లి తులసీ దేవి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్ లోని గోకనపల్లి తులసి దేవి (71 సంవత్సరాలు) శనివారం మరణించడం తో ఆమె భర్త చంద్రశేఖర్ రెడ్డి, కుమారుడు వెంకట రామారెడ్డి, కోడలు హేత,కుమార్తె మాధురి, అల్లుడు పవన్ కుమార్ రెడ్డి, అన్న లాయర్ కరుణాకర్ రెడ్డి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం వారికి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలు స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మరణిస్తే దేహం తో పాటు కళ్ళు కూడా మట్టి లో కలిసి పోతాయని దాని ద్వారా ఎవరికి ఎలాంటి ప్రయోజనం ఉండదు అని, ఒకరి కళ్ళు దానం చేయడం ద్వారా అంధత్వం తో చూపు కోల్పోయిన ఇద్దరు అంధులకు ఈ కార్నియా లను దానం చేయడం వలన వారికి చూపు రావడం తో పాటు మరణం తరువాత కూడా మనిషి కళ్ళు ఈ లోకాన్ని చూసే బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక సంప్రదాయం గా అలవరచుకుని కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించినప్పుడు 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే చాలు పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియా లను సేకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## చప్పిడి నారాయణమ్మ మరణించిన ఆమె నేత్రం చూస్తోంది ప్రపంచాన్ని



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం చెన్నారెడ్డి కాలనీ కి చెందిన చప్పిడి నారాయణమ్మ (90 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారుడు ముని గోపాల్ రెడ్డి, కోడలు, ఉపాధ్యాయురాలు భగీరథమ్మ, కుమార్తె మునెమ్మ, అల్లుడు నాగిరెడ్డి, మనవడు ముని సందీప్ రెడ్డి, హరి కిషోర్ రెడ్డి, హరి కృష్ణారెడ్డి,మనవరాలు అర్చనలు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం వారికి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం చేసేందుకు 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో ఈ ప్రపంచాన్ని చూడలేని వారికి చూపు ఇవ్వడం తో పాటు మరణం తరువాత కూడా ఆ కళ్ళు ఈ లోకాన్ని చూసే అవకాశం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం అని, కావున ప్రతి కుటుంబం ఈ నేత్ర దానాన్ని కుటుంబ సంప్రదాయంగా అలవరచుకొని అంధరహిత సమాజం కోసం తోడ్పాటు అందించవలసిన అవసరం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులను విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి క్రిష్ణారెడ్డి, ఉపాధ్యాయురాలు శైల శ్రీ, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

## ఆలయంలో అన్నదానం





పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ : పులివెందుల టు కదిరి రోడ్డు సమీపాన కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు ఆలయ నిర్వహకులు షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రావణ శనివారం రోజు ఉదయాస్తమాన వేద పండితులచే స్వామివారికి పంచామృతాభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుడు షరీఫ్ మాట్లాడుతూ శ్రావణమాస మూడవ శనివారం పురస్కరించుకొని భక్తుల సహాయ సహకారాలతో అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం ప్రత్యేక పూజలు చేపట్టడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని, ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో వచ్చి తమ మొక్కులు చెల్లించుకుని పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, హనుమాన్ జయంతి ఆలయ వార్షికోత్సవం శ్రావణ శనివారాలు ఆలయానికి వచ్చే భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, రానున్న కాలంలో భక్తుల సహాయ సహకారాలతో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన రేషన్ బియ్యానికి, కౌన్సిలర్ కు సంబంధం లేదు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : స్థానిక పట్టణం లోని 3వ వార్డు లో శుక్రవారం పట్టు బడిన రేషన్ బియ్యం వార్డు మాజీ కౌన్సిలర్ జంబాపురం రామాంజనేయరెడ్డి అమ్ముకుంటారని దుష్ప్రచారం చేయడం తగదని రామకృష్ణ పేర్కొన్నారు . శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎంవియూ వాహన డ్రైవర్ చైతన్య తనకు డబ్బు ఇవ్వాల్సి వుండగా రేషన్ బియ్యం జమ చేశారని తెలిపారు. తన ఇల్లు కౌన్సిలర్ జంబాపురం వెంకట లక్ష్మీ ఇంటి ప్రక్కన వుండటం, ఇంట్లో వున్న రేషన్ బియ్యం చూసి ఆ బియ్యం కౌన్సిలర్ అమ్ముకుంటోందని వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. కౌన్సిలర్ కు తనకు ఎటువంటి సంబంధం లేదని, కౌన్సిలర్ ఇంటి ప్రక్కన తాము వుండటం నేరమా అని ప్రశ్నించారు.

## సూర్య హై స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



కమలాపురం మేజర్‌న్యూస్ : స్థానిక సూర్య ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ టీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులచ్చే శ్రీ రాధాకృష్ణ వేషాలు వేయించి సందడి చేశారు చిన్నారులు వేషాలు ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంస్కృతిని మనం ఎన్నడు మర వద్దన్నారు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటామని ప్రజలందరూ కూడా కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ ఆశీస్సులతో సంతోష కరంగా జీవించాలని ఆయన తెలిపారు.

## శ్రీ శీతలమ్మ పోలేరమ్మ పోతురాజు రథ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే



గోపవరం మేజర్‌న్యూస్: బద్వేలు నియోజకవర్గంలో గోపవరం మండలం రామాపురం గ్రామంలో శ్రీ సీతా, రామ,లక్ష్మణ హనుమత్ సమేత ధ్వజస్తంభం, శేఖర కాలశ, శ్రీ శీతలమ్మ శ్రీ పోలేరమ్మ శ్రీ పోతురాజు రథ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని తిలకించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి గారు, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ సుందర్ రామి రెడ్డి, నాగం సుబ్బారెడ్డి, రఘురాం రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి గ్రామస్తులతోపాటు పలువురు నాయకులకు ఆలయ నిర్వహకులు తోపాటు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలవా పూలమాలతో వేద పండితులు ఆశీర్వదించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా న్యాయమూర్తులకు వర్క్ షాప్



కడప, మేజర్‌న్యూస్ : జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జి. శ్రీదేవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు జిల్లా వ్యాప్తంగా న్యాయమూర్తులకు వర్క్ షాప్ ను న్యాయ సేవా సదన్ , కడప నందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14-09-2024 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. కావున ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ ఎల్. వెంకటేశ్వరరావు, గౌరవ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ రమేష్, గౌరవ నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దినబాబు, గౌరవ ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ కృష్ణన్ కుట్టి, ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహ్మద్ మరియు ఇతర న్యాయమూర్తులు పాల్గొన్నారు.